జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ | బుధవారం 14 అక్టోబర్ 2026 | సంపుటి : 01 | సంచిక :271 | పేజీలు : 12 | వెల : 3/- | PRGI No. APTEL/26/A0119,

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి చతుష్పాద

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967

రాష్ట్రంలోని 28 జిల్లా పరిషత్ చైర్మన్లకు
రిజర్వేషన్లు ఖరారు

- పంచాయతీరాజ్ కమిషనర్ మైలవరపు కృష్ణతేజ ఉత్తర్వులు జారీ
- ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలతో పాటు మహిళలకు గణనీయమైన ప్రాధాన్యత
- త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికలకు మార్గం సుగమం
- రాజకీయ పార్టీలలో మొదలైన జడ్పీ పీఠాల సమీకరణాలు

అమరావతి

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల రాజకీయాలు కీలక దశకు చేరుకున్నాయి. రాష్ట్రంలోని మొత్తం 28 జిల్లా పరిషత్ (జడ్పీ) ఛైర్మన్ పదవులకు ప్రభుత్వం రిజర్వేషన్లను ఖరారు చేస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ మైలవరపు కృష్ణతేజ మంగళవారం అధికారికంగా ప్రకటన విడుదల చేశారు. ఈ నిర్ణయంతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు మార్గం సుగమమైంది. గ్రామీణ ప్రాంతాల్లో పరిపాలన, అభివృద్ధి కార్యక్రమాల్లో జిల్లా పరిషత్‌లది అత్యంత కీలకమైన పాత్ర. ఈ నేపథ్యంలో జడ్పీ ఛైర్మన్ పదవుల రిజర్వేషన్ల ఖరారుకు ఎంతో ప్రాధాన్యత ఉంటుంది. జనాభా ప్రాతిపదికన, రొటేషన్ పద్ధతిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలతో పాటు మహిళలకు రిజర్వేషన్లు కేటాయించడం ద్వారా సామాజిక న్యాయం పాటించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. మొత్తం 28 స్థానాల్లో సామాజిక వర్గాల వారీగా చూస్తే, షెడ్యూల్డ్ కులాలకు (ఎస్సీ) 5 స్థానాలు, షెడ్యూల్డ్ తెగలకు (ఎస్టీ) 3, వెనుకబడిన తరగతులకు (బీసీ) 6 స్థానాలు దక్కాయి. - మిగతా3లో

దేశ ప్రజలంతా మోదీ, ఎన్డీఏ వైపే

- వరుసగా నాలుగోసారీ కాంగ్రెస్ ఓడిపోవడం ఖాయం
- రాష్ట్రాలు, ఉపఎన్నికల్లో కాంగ్రెస్‌కు వరుస ఓటములు తప్పట్లేదని అమిత్ షా
- గుజరాత్, బంగాల్, తమిళనాడు, యూపీలో కాంగ్రెస్ దారుణ పరాజయం పొందింది
- ఈ ఓటములకు ఎన్నికల సంఘాన్ని నిందించవద్దు

చెన్నైకి తాగునీరు
ఇవ్వండి

- ఉండవల్లిలో ఏపీ, తమిళనాడు ముఖ్యమంత్రుల సమావేశం
- చెన్నై తాగునీటి అవసరాల కోసం అదనపు జలాలు కోరిన సీఎం విజయ్
- గోదావరి-కావేరి నదుల అనుసంధానంపై చర్చించిన చంద్రబాబు
- నీటి లభ్యతను బట్టి సాయం చేస్తామని చంద్రబాబు హామీ
- ఇప్పటికే చెన్నైకి 4.08 టీఎంసీలు విడుదల చేశామని వెల్లడి
- ప్రధాని మోదీ నాయకత్వంలోనే ఐదు నదుల అనుసంధానం సాధ్యమని వెల్లడి

అమరావతి

లతమ రాష్ట్ర రాజధాని చెన్నై నగరం ఎదుర్కొంటున్న తీవ్ర తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు తెలుగు గంగ ద్వారా అదనపు జలాలను విడుదల చేయాలని తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును కోరారు. విజయవాడ ఉత్సవ్‌లో పాల్గొనేందుకు విచ్చేసిన ఆయన, మంగళవారం అమరావతిలోని ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో చంద్రబాబుతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఇరు రాష్ట్రాల మధ్య నీటి పంపకాల అంశంపైనే చర్చలు జరిగాయి. ముఖ్యమంత్రి - మిగతా3లో

శబరిమలలో ఫొటోగ్రఫీ, డ్రోన్లపై బ్యాన్

- రోడ్ల పక్కన వంటపైనా నిషేధం
- శబరిమల మండల-మకరవిళక్కు సీజన్ నేపథ్యంలో కేరళ ప్రభుత్వం కీలక నిర్ణయం
- ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ, డ్రోన్లపై నిషేధంతో పాటు మాంసాహారం, హోటళ్లపైనా ఆంక్షలు విధించింది.
- సన్నిధానంలోని నలంబలం లోపల భక్తులు విచ్చలవిడిగా కెమెరాలు, మొబైల్ ఫోన్లు ఉపయోగించడం వల్ల దర్శనానికి తీవ్ర ఆటంకం

2.2 కిలోమీటర్ల నాలుగు లేన్ల
రహదారి

- 'వాయుపుత్ర మార్గ్'ను ప్రారంభించిన పవన్‌కల్యాణ్
- బైపాస్ రోడ్డును వర్చువల్‌గా ప్రారంభించిన పవన్‌కల్యాణ్
- "రోడ్డుకు సంబంధించిన విషయం మా దృష్టికి రాగానే, పంచాయతీ రాజ్ శాఖ ద్వారా రూ.8.91 కోట్ల వ్యయంతో రోడ్డు పనులను చేపట్టాం.

అమరావతి

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నెల్లూరు జిల్లాలో రూ. 8.91 కోట్ల వ్యయంతో 2.2 కిలోమీటర్ల మేర నిర్మించిన నాలుగు లైన్ల రహదారిని వర్చువల్ విధానంలో ప్రారంభించి, దానికి 'వాయుపుత్ర మార్గ్' అని నామకరణం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా 'పల్లె పండుగ' కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా వేలాది కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఉప - మిగతా3లో

లద్దాఖ్ భారత్‌లో అంతర్భాగమే

- చైనా వాదనలకు భారత్ స్ట్రాంగ్ కౌంటర్
- లద్దాఖ్ భారత్‌లో అంతర్భాగమేనని భారత్ మరోసారి స్పష్టం చేసింది
- చైనా వైపు నుంచి ఎన్ని తిరస్కరణలు వచ్చినా ఆ వాస్తవాన్ని మార్చలేవని గట్టిగా సమాధానం ఇచ్చింది.
- "భారత్ తీసుకున్న ఈ చర్య చట్టవిరుద్ధం
- చైనా- భారత్ సరిహద్దులోని పశ్చిమ భాగం చైనాకు చెందినది అనే వాస్తవాన్ని ఇది మార్చదు.

నిరుద్యోగులకు
గుడ్ న్యూస్

- డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిన ఏపీ సర్కారు
- ఆంధ్రప్రదేశ్‌లో 2,721 టీచర్ పోస్టులకు షార్ట్ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల
- సాధారణ పాఠశాలల్లో 2,111, ప్రత్యేక విద్యలో 350 పోస్టుల భర్తీకి ప్రకటన
- మూడు వారాల్లో పూర్తిస్థాయి నోటిఫికేషన్ జారీ చేయనున్న విద్యాశాఖ
- డిసెంబర్ 2026లో ఉపాధ్యాయ నియామక పరీక్ష నిర్వహించే అవకాశం

అమరావతి

ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ అభ్యర్థులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. మొత్తం 2,721 టీచర్ పోస్టుల భర్తీ కోసం జిల్లా ఎంపిక కమిటీ (డీఎస్సీ) షార్ట్ నోటిఫికేషన్‌ను మంగళవారం విడుదల చేసింది. దీంతో రాష్ట్రంలోని వేలాది మంది అభ్యర్థులలో కొత్త ఉత్సాహం నెలకొంది. 2026 అక్టోబర్ 13న విడుదలైన నోటిఫికేషన్ ద్వారా సాధారణ పాఠశాలల్లో సెకండరీ గ్రేడ్ టీచర్ (రా+బు), స్కూల్ అసిస్టెంట్ (రాయా) కేటగిరీలలో 2,111 పోస్టులను భర్తీ చేయనున్నారు. వీటితో పాటు స్పెషల్ ఎడ్యుకేషన్ విభాగంలో - మిగతా3లో

దేశ ప్రజలంతా మాతో ఉన్నారు

- జ్ఞానేశ్ రాజీనామా చేసే వరకు నిరసనలు: రాహుల్
- రాహుల్ గాంధీ నివాసంలో 'ఇండీ' కూటమి నేతలు, విద్యార్థి, పౌర సంఘాల ప్రతినిధులకు తేనీటి విందు ఏర్పాటు
- "మేమంతా ఇక్కడ ఏకతాటిపై, ఒక్కటిగా నిలబడి ఉన్నాం
- నేను సోమవారం చెప్పినట్లు సమాంతరంగా నిరసనలు ఏమీ లేవు

నంద్యాల ఆటోనగర్ సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హెచ్.ఏ.ఎమ్) ద్వారా రూ. 18 కోట్లతో మౌలిక వసతుల పనులకు ఘనంగా శంకుస్థాపన

రహదారులు, సెంట్రల్ మీడియన్, ఎల్ఈడీ లైటింగ్, పార్కుల అభివృద్ధికి ప్రాధాన్యత

నంద్యాల :అక్టోబర్ =13 ప్రజాజ్యోతి నంద్యాల పట్టణ సమగ్ర ప్రగతితో పాటు పారిశ్రామిక, వాణిజ్య ప్రాంతాల ఆధునీకరణకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖల మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ తెలిపారు . మంగళవారం నంద్యాల ఆటోనగర్ పరిధిలో 'హైబ్రిడ్ యాన్యుటీ మోడల్' (హెచ్.ఏ.ఎమ్) పథకం కింద రూ. 18.00 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులకు మంత్రి ఫరూక్ ఘనంగా భూమిపూజ చేసి, శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల ఆటోనగర్‌ను ఆధునిక హంగులతో, వ్యాపార-పారిశ్రామిక వర్గాలకు అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. నాణ్యమైన అంతర్గత, ప్రధాన తారు/సీసీ రహదారుల నిర్మాణం, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, భద్రత కోసం సెంట్రల్ మీడియన్ల ఏర్పాటు, రాత్రి వేళల్లో రాకపోకలకు ఇబ్బంది లేకుండా అత్యాధునిక సెంట్రల్ స్ట్రీట్ లైటింగ్ (వీధి దీపాలు), పర్యావరణ పరిరక్షణ, ఆహ్లాదం కోసం పార్కుల ఆధునీకరణ, సుందరీకరణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ ద్వారా పనులు వేగవంతంగా, అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో పూర్తవుతాయని, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడే ప్రసక్తే లేదని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను, కాంట్రాక్టర్లను మంత్రి ఫరూక్ ఆదేశించారు. నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేసి ప్రజలకు, ఆటోనగర్ కార్మికులకు, వ్యాపారులకు అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్, నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, ఆటోనగర్ ప్రెసిడెంట్ జాకీర్ పబ్బతి వేణు, ఉడుమాల్పురం కళ్యాణ్, లోకేష్, గఫార్ నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న మరియు స్థానిక ప్రజాప్రతినిధులు సంబంధిత శాఖల అధికారులు, ఆటోనగర్ అసోసియేషన్ ప్రతినిధులు, ప్రముఖులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఢిల్లీ పోలీసుల దౌర్జన్యాలపై మండిపడ్డ పాత్రికేయ లోకం

ఢిల్లీ లో జర్నలిస్ట్ ల పై పోలీసుల నిర్బంధాన్ని ఖండించండి.

నంద్యాల కలెక్టరేట్ ఎదుట ఎపిడబ్ల్యుజెఎప్ ఎపిబిజెఎ ఎపియంఎప్ ఆధ్వర్యంలో బారీ నిరసన

నంద్యాల:అక్టోబర్=13 ప్రజాజ్యోతి నంద్యాల, అక్టోబరు 13: కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి, ఢిల్లీ పోలీసుల అరాచకాలకు వ్యతిరేకంగా పాత్రికేయ సమాజం సమరభేరి మోగించింది. సీఈసీ రాజీనామా, ఎస్ఐఆర్ రద్దును డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న ఆందోళనలను కవర్ చేస్తున్న జర్నలిస్టులపై పోలీసులు విచక్షణారహితంగా విరుచుకుపడటాన్ని నిరసిస్తూ నంద్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు మంగళవారం జర్నలిస్టు సంఘాలు మహా ధర్నా చేపట్టాయి. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎప్), ఏపీ బిజెఏ (ఎపిబిజేఎ), ఏపీ ఎంఎఫ్ (ఎపియంఎప్) జిల్లా కమిటీల ఉమ్మడి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి, ఢిల్లీ పోలీసులకు వ్యతిరేకంగా తీవ్రస్థాయిలో నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు డి.మౌలాలి, జిల్లా కార్యదర్శి గిరి సాగర్, కోశాధికారి ఎం మస్తాన్ ఏపీ బిజెఏ జిల్లా ప్రచార కార్యదర్శి శివరాం, ఏపీఎమ్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగ వర్ధన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పంటకు శివ కుమార్ రెడ్డిలు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ, అమిత్ షా, మోహన్ భగవత్ల నిరంకుశ పోకడలను తీవ్రంగా ఎండగట్టారు.

జర్నలిస్టుల భద్రతకు చట్టం చేయాల్సిందే

ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభమైన ఫోర్త్ ఎస్టేట్‌పై దాడులు చేయడం సిగ్గుచేటని నాయకులు ఎద్దేవా చేశారు. విధులు నిర్వహిస్తున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులపై, ముఖ్యంగా మహిళా జర్నలిస్టులపై పోలీసులు జరిపిన దౌర్జన్యం అమానుషమని ఆగ్రహం వ్యక్తం చేశారు. జర్నలిస్టులు వార్తలు ఎలా రాయాలి? కవరేజ్ ఎలా చేయాలో పోలీసులు నిర్దేశిస్తారా? అని నిలదీశారు. అన్యాయాలను ఎదురిస్తూ, అక్రమాలను అరికడుతున్న పాత్రికేయుల పట్ల ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. తక్షణమే జర్నలిస్టుల రక్షణకు బలమైన భద్రతా చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఏపీడబ్ల్యుజెఎఫ్ జిల్లా ప్రచార కార్యదర్శి సీహెచ్ రామారావు, జిల్లా ఉపాధ్యక్షులు సుబ్బరాయుడు, పిచికె హనుమంతు రావు,ఏపీ బీజే ఏ నాయకులు చంటి,అభిరామ్,దస్తగిరి, మోహన్, ఏపీఎమ్ఎఫ్ సభ్యులు శివ కుమార్ నాయుడు, బికె నాగేంద్రరావు, ఏవి సుబ్బయ్య, సుమన్, శ్రీను, మధు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

రూ. 13.50 కోట్లతో నందమూరి నగర్, వైఎస్సార్ నగర్‌లలో అభివృద్ధి పనులకు మంత్రి ఎన్ఎండి ఫరూక్ శంకుస్థాపన

హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హెచ్.ఏ.ఎమ్) ద్వారా అధునాతన మౌలిక సదుపాయాల కల్పన

రహదారులు, సెంట్రల్ మీడియన్, వీధి దీపాలు, పార్కుల అభివృద్ధికి ప్రాధాన్యత

నంద్యాల :అక్టోబర్= 13 ప్రజాజ్యోతి నంద్యాల పట్టణ సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలతో ముందుకెళ్తోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హెచ్.ఏ.ఎమ్) పథకం కింద సుమారు రూ. 13.50 కోట్ల వ్యయంతో నందమూరి నగర్ మరియు వైఎస్సార్ నగర్ పరిధిలో చేపట్టనున్న పలు కీలక మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులకు మంత్రివర్యులు ఘనంగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ పట్టణవాసులకు మెరుగైన జీవన ప్రమాణాలు, ఆధునిక వసతులు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. నాణ్యమైన అంతర్గత, ప్రధాన రహదారుల నిర్మాణం, ట్రాఫిక్ నియంత్రణ మరియు అందాన్ని పెంచేలా సెంట్రల్ మీడియన్ల ఏర్పాటు ప్రజల భద్రత, రాత్రి వేళల్లో రాకపోకల సౌలభ్యం కోసం సెంట్రల్ స్ట్రీట్ లైటింగ్ వ్యవస్థ, ప్రజలు ఆహ్లాదకర వాతావరణం పొందేందుకు అధునాతన పార్కుల అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. పనుల్లో ఎలాంటి నాణ్యతా లోపాలు లేకుండా, నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్లను మంత్రి ఆదేశించారు. నగరంలోని అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తామని అన్నారు .ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్, నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, వార్డు ఇంచార్జి తాటికొండ బుగ్గ రాముడు, తాటికొండ మహేష్ , ప్రసాద్ రెడ్డి, గోవిందు నాయుడు , మాజీ కౌన్సిలర్ నాగార్జున, పద్మ, నారాయణ, సురేష్ రెడ్డి, కొమ్ము శ్రీహరి, సురేష్ , నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న, ఎంఈ నాగభూషణం రెడ్డి మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, నాయకులు మరియు కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గోకవరంలో అన్నపూర్ణ దేవిగా దర్శనమిచ్చిన దీవించే అమ్మవారు

మూడవ రోజు ప్రత్యేక అలంకరణలో అమ్మవారి దర్శనం..

భక్తుల ప్రత్యేక పూజలు

గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) అక్టోబర్ 13: గోకవరం పట్టణంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా కొనసాగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు దీవించే అమ్మవారు అన్నపూర్ణ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహించడంతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. అమ్మవారి దర్శనం కోసం భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గోకవరం మండల యువత అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పల్లెల బాబి, జనసేన పార్టీ మండల యువ నాయకుడు నవనాసి విష్ణు పాల్గొని అన్నపూర్ణ దేవిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నపూర్ణ దేవి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారిని దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. దేవీ నవరాత్రి ఉత్సవాలు గ్రామంలో భక్తిభావాన్ని, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తున్నాయని పలువురు పేర్కొన్నారు. అమ్మవారి కృపతో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, సిరిసంపదలు కలగాలని భక్తులు ప్రార్థించారు. నవరాత్రి ఉత్సవాలు భక్తుల సందడి మధ్య కొనసాగుతున్నాయి.

నిన్నాజిల్లా, మండల పరిషత్, నేడు సర్పంచ్ రిజర్వేషన్లు ప్రకటన

నంద్యాల:అక్టోబర్=13 ప్రజాజ్యోతి జిల్లా, మండల పరిషత్ ఎన్నికలను ఒకే దశలో, సర్పంచ్ ఎన్నికలను రెండు దశల్లో నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్ణయించింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 28 జడ్పీ ఛైర్మన్లు, ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీపీ రిజర్వేషన్లను ఖరారు చేసి నిన్నా సాయంత్రానికి ప్రకటించనుంది. అలాగే గ్రామ సర్పంచ్లు, వార్డు సభ్యుల రిజర్వేషన్లను నేడు వెల్లడించనుంది. రిజర్వేషన్ల ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఇప్పటికే అన్ని జిల్లాల జడ్పీ సీఈవోలు, డీపీఓలకు అవగాహన కల్పించింది.

కూటమి ప్రభుత్వ హయాంలో గ్రామాలు పల్లెల రోడ్లకు మహర్దశ ....

(గాలివీడు మండలం)-ప్రజాజ్యోతి = రూ.30 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న నూతన సిమెంట్ రోడ్డుకు భూమిపూజా చేసిన డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి గారు మంగళ వారం రోజు ఉదయం మండలంలోని ఎగువగొట్టివీడు మెయిన్ రోడ్డు నుండి నాగన్నగుట్ట పాలెం వరకు దాదాపు 30.00 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న నూతన జజ రోడ్డుకు భూమిపూజా చేసిన రాయచోటి నియోజకవర్గ టీడీపీ నాయకులు డాక్టర్ "మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి" గారు.... నాగన్నగుట్టపాలెం గ్రామ ప్రజల రవాణా సౌకర్యం మేరకు నూతన సిమెంట్ రోడ్డు వేయడం జరుగుతుంది అని పేర్కొన్నారు....ఈ కార్యక్రమంలో టీడీపీ మండల గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు....

నంద్యాలలో బైక్ దొంగల ముఠా గుట్టురట్టు..!

నంద్యాల:అక్టోబర్=13 ప్రజాజ్యోతి గోస్పాడు పోలీసుల మెరుపు దాడి.. 10 మోటార్ సైకిళ్ల స్వాధీనం..!! నంద్యాల జిల్లాలో మోటార్ సైకిళ్ల దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను గోస్పాడు పోలీసులు గుర్తించారు. కేసు దర్యాప్తులో భాగంగా, పక్కా సమాచారంతో చేపట్టిన చర్యల్లో మొత్తం 10 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. గోస్పాడు పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైమ్ నంబర్ 75/2026 కేసు దర్యాప్తులో పోలీసులు కీలక పురోగతి సాధించారు. కుందు నది వంతెన సమీపంలో ఈ మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు గురించిన మరిన్ని వివరాలను పోలీసులు ఇంకా వెల్లడించాల్సి ఉంది. మోటార్ సైకిల్ దొంగతనాలను అరికట్టేందుకు పోలీసులు తీసుకుంటున్న చర్యలు స్థానికంగా చర్చనీయాంశమయ్యాయి.

ఓట్ల తొలగింపుపై సిపిఐ ఎంఎల్ లిబరేషన్ ఆగ్రహం

బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి) ఓట్ల తొలగింపు వ్యవహారంలో కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్‌ను కాపాడేందుకు బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ వ్యవస్థలను ఉపయోగించుకుంటోందని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి బందెల ఓబయ్య, స్టాండింగ్ కమిటీ సభ్యుడు చంద్రశేఖర్ ఆరోపించారు. జ్ఞానేష్ కుమార్‌ను పదవి నుంచి తొలగించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. మంగళవారం బద్వేల్ పట్టణంలోని భగత్‌సింగ్ నగర్‌లో ఉన్న పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కార్యదర్శి ఈ. చంద్రమోహన్ రాజు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఓట్ల తొలగింపు కోసం ప్రత్యేక సమగ్ర సవరణ పేరుతో నిర్వహిస్తున్న ప్రక్రియలో బీజేపీ, ఎన్డీయే కూటమికి వ్యతిరేకంగా ఉన్న ఓటర్లను లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆరోపించారు. నిరసనకారులపై నిర్బంధ చర్యలు చేపడుతూ ఎన్నికల అధికారిని ప్రభుత్వం కాపాడుతోందని విమర్శించారు ప్రజలు తమ నిరసనలను తెలియజేసే వేదికగా ఉన్న జంతర్ మంతర్ ప్రాంతాన్ని నిరసనల జాబితా నుంచి తొలగించడం ప్రజాస్వామ్య హక్కులను అణచివేయడమేనని అన్నారు. నిర్బంధాలు ఎదురైనా జ్ఞానేష్ కుమార్‌ను పదవి నుంచి తొలగించే వరకు పోరాటం ఆపబోమని హెచ్చరించారు. రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో కరువు పరిస్థితులు నెలకొనే ప్రమాదం ఉందని, నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నా కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతున్న రాజకీయ పార్టీలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సమావేశానికి చంద్రమోహన్ రాజు అధ్యక్షత వహించగా, జిల్లా కమిటీ సభ్యులు కే. జకరయ్య, అనిల్, నియోజకవర్గ కమిటీ సభ్యులు కే. బాబు, తలారి చంద్రపాల్ జయరామరాజు, గంటా మహబూబ్ బాషా, ఈశ్వర్ చెన్నయ్య, రాజేష్, పోతురాజు ఓబులేసు, పిన్నం వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

సి యస్ ఆర్ నిధులు సేకరించి పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నాము

దివ్యాంగులకు ఉచిత ఉపకరణాల పంపిణీలో మంత్రి నిమ్మల రామానాయుడు.

పాలకొల్లు. ప్రజా జ్యోతి రిపోర్టర్ కొట్టి రామం అక్టోబర్ 13. పాలకొల్లు నియోజకవర్గంలో ప్రభుత్వ నిధులతో చేపడుతున్న సంక్షేమము అభివృద్ధి పనులతో పాటు సి ఎస్ ఆర్ నిధులను సేకరించి పలు సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పాలకొల్లు లోని మార్కెట్ యార్డ్ వద్ద మంగళవారం జరిగిన దివ్యాంగుల కు ఉచిత ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి నిమ్మల పాల్గొన్నారు. సీఎస్ఆర్ నిధులతో రూ.1.10 కోట్ల విలువైన, 540 సహాయ ఉపకరణాలను 365 మంది దివ్యాంగులకు సహాయ ఉపకరణాలను అందజేయటానికి ముందు కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, మంత్రి నిమ్మల రామానాయుడు.దివ్యాంగులతో మమేకమై వారి సమస్యలు, అవసరాలను ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన సభలో పాల్గొనవలసిన మంత్రి నిమ్మల ముఖ్యమంత్రి చంద్రబాబు ఏర్పాటు చేసిన సమావేశానికి అమరావతి వెళ్ళవలసి రావడంతో కొద్దిసేపు పాత్రికేయులతో ముచ్చటించారు. భగవంతుని స్వరూపమైన దివ్యాంగులను తాను ఎంతో గౌరవం,అభిమానంతో చూస్తానని మంత్రి నిమ్మల పేర్కొన్నారు. 2005లో తన తండ్రి పేరుతో ధర్మారావు ఫౌండేషన్ ఏర్పాటు చేసి, పాలకొల్లు నియోజకవర్గంలో 100 మంది వృద్ధులు, 100 మంది దివ్యాంగులను దత్తత తీసుకుని సంరక్షణ బాధ్యతలు నిర్వహిస్తున్నాం మంత్రి నిమ్మల తెలిపారు. సాంకేతిక కారణాలతో ప్రభుత్వ పెన్షన్ అందని దివ్యాంగులకు సొంత నిధులతో, దాతల సహకారంతో ప్రతినెలా ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు. వృద్ధులు, వితంతువులకు రూ.4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేలు, రూ.10 వేలు, రూ.15 వేల వరకు పెన్షన్లు అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనని అన్నారు. దివ్యాంగుల కు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించింది కూటమి ప్రభుత్వ నిధులతో చేస్తున్న అభివృద్ధి, సంక్షేమంతో పాటు సీఎస్ఆర్ నిధులను సమీకరించి ప్రజలకు మేలు చేసే పలు కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలను చేపట్టే నాయకులు తనతో పాటు కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ వంటి నాయకులు జనసేనలోను ఉన్నారన్నారు. రక్తపాతం, విధ్వంసం వైపు నడిపించే రాజకీయాలకు భిన్నంగా ప్రేమ, దయ, సేవాభావాన్ని పెంపొందిస్తున్న కూటమి ప్రభుత్వం. దివ్యాంగుల సంక్షేమం, ఆత్మగౌరవం, స్వావలంబనకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదన్నారు. సి యస్ అర్ నిధులతో దివ్యాంగులకు ఉచిత పరికరాల పంపిణీ కార్యక్రమం 25పార్లమెంట్ స్థానాలలో తొలుత నరసాపురం పార్లమెంట్ పరిధిలో చేపట్టటం ముందు పాలకొల్లు అసెంబ్లీ నియోజకవర్గం లో ఇవ్వటం పట్ల కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మకు మంత్రి నిమ్మల రామానాయుడు కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీ శ్రీశ్రీ లక్ష్మీ నారాయణ స్వామి రాతి దేవస్థానంలో అష్టలక్ష్మి పూజ

గుంతకల్లు అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి): దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కసాపురం గ్రామంలో శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో ఆలయ వ్యవస్థాపకులు తలారి శకుంతలమ్మ ఆలయ ధర్మకర్త తలారి సౌమ్య తలా రామ్ చరణ్ తేజ అష్టలక్ష్మి పూజ కార్యక్రమాలు విశేషంగా నిర్వహించారు. సోమవారం అష్టలక్ష్మి లో భాగంగా రెండవ రోజు అమ్మవారైన ధనలక్ష్మి అమ్మవారు. ధనలక్ష్మి ధనం అంటే భౌతికంగా బంగారం డబ్బు అనిపించిన ధృతి, కౌర్యశీ వ్యక్తిత్వం ప్రతిభ ధైర్యం ఇలా ఎన్నో అర్థాలు వస్తాయి ఎర్రటి వస్త్రంతో శంకు చక్రాలతో కలశంతో ధనుస్సు పద్మాలతో అభయ ముద్రతో సస్ట బుజిగా భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చా రు. ఋషులు ధనలక్ష్మి అమ్మవారిని పూజిస్తే ధన సమృద్ధి ఆర్థిక శ్రేయస్సును ప్రసాదించు ధనలక్ష్మి అమ్మవారి పూజ కార్యక్రమం లో పాల్గొంటున్న ఉభయదారులు గుంతకల్లు వాస్తవ్యులు లక్ష్మీదేవి/రామకృష్ణ మరియు తులసి మారుతి ప్రసాద్, రాణి, రఘునాథ్ రెడ్డి, తిరుపతి వాస్తవ్యులు అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. ఆలయ అర్చకులు చెన్న కేశవ స్వామి, రాఖీ స్వామి, హోమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొనడం జరిగింది. అనంతరం భక్తాదులు తీర్థ ప్రసాదాలు స్వీకరించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నరు. శ్రీ శ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి నిత్య అన్న ప్రసాద వితరణ అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్నదానం చేయడం వల్ల కోటి యజ్ఞాల ఫలితం లభిస్తుంది భక్తాదు లు అన్నదాన కార్యక్రమం లో పాల్గొని స్వామి అమ్మవారి కృపకు పాత్రలు అయినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ అర్చకులు దేవస్థాన సిబ్బంది అన్నదాన సిబ్బంది.

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా జెడ్పీ చైర్మన్ రేసులో "కప్పల సునీల్ కుమార్"

ఆలమూరు అక్టోబర్ 13(ప్రజాజ్యోతి):డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పరిషత్ తొలి చైర్మన్ రేసులో రామచంద్రాపురం 13వ అదనపు జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ కప్పల సునీల్ కుమార్ ఉన్నారు. ఇప్పటి వరకు ఈ పదవి జనరల్ కు కేటాయిస్తారని భావించి కూటమి పార్టీలకు చెందిన చాలా మంది కాపు నాయకులు పోటీపడ్డారు.అయితే ఎస్సీ జనరల్ కు రిజర్వ్ కావడంతో సునీల్ పేరు తెరపైకి వచ్చింది. ఆలమూరుకు చెందిన ఈయన న్యాయవాది వృత్తిలో అతి తక్కువ సమయంలోనే విశేష గుర్తింపు పొందారు. అలాగే తెలుగుదేశం పార్టీ పదవిలో ఉంటూ పార్టీ కష్టకాలంలో అండగా నిలిచారు. కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానంద రావుకు ముఖ్య అనుచరుడుగా ఉన్నారు.గోదావరి మధ్యలో ద్వీపంలో ఉండే ఆలమూరు మండలం బడుగువానిలంక గ్రామానికి చెందిన సునీల్ ఎన్నో ఇబ్బందులను ఎదిరించి ఆర్థికంగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సాధించుకున్నారు. అనేక మంది ప్రముఖ న్యాయవాదులు వద్ద శిక్షణ పొంది ఆ వృత్తిలో పటిష్టమైన అవగాహన తెచ్చుకున్నారు. ఆలమూరు కోర్టులో దశాబ్ద కాలంగా తిరుగులేని ఆధిపత్యాన్ని సాధిస్తూ వచ్చారు.కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రామచంద్రపురం 13వ అదనపు జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాధ్యతలు చేపట్టి విశిష్ట సేవలు అందిస్తున్నారు. అనేక కేసులలో శిక్షలు వేయించడంతో ఆగష్టు 15 న జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ చేతుల మీదుగా సునీల్ ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు.అలాగే సేవా కార్యక్రమాలు చేపట్టడంలోనూ ముందుంటారు.చిన్న వయసులో ఆలమూరు బార్ అసోషియే షన్ అధ్యక్షుడిగా సునీల్ ఎన్నికయ్యారు.

టిడిపి లీగల్ సెల్ లో కీలకంగా...

తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ విభాగంలో సునీల్ కుమార్ కీలకంగా ఉన్నారు.పదిహేను సంవత్సరాల క్రితం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా లీగల్ సెల్ ఉపాధ్యక్షులుగా పనిచేశారు. అనంతరం రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి పదవి చేపట్టారు. గత సార్వత్రిక ఎన్నికలలో అమలాపురం పార్లమెంటు నియోజకవర్గ త్రీ మేన్ కమిటీ సభ్యునిగా ఉన్నారు.టిడిపి పార్టీలో పదవులు చేపడుతూ ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలకు న్యాయపరంగా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ వచ్చారు.అందుకునే కీలకమైన జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాధ్యతలు అప్పగించారు. ప్రజల పక్షాన నిలిచే సునీల్ జెడ్పీ చైర్మన్ గా ఉంటే కూటమి ప్రభుత్వానికి కూడా మంచి గుర్తింపు వస్తుందని చెప్పవచ్చు.ఇక ఈయన కుమార్తె కప్పల సుజాష్మిని కూడా విశాఖపట్నం దామోదర సంజీవయ్య జాతీయ లా యూనివర్సిటీలో విద్యాభ్యాసం మరో రెండు నెలల్లో పూర్తి చేస్తున్నారు.అలాగే కుమారుడు సందీప్ రాజ్ అమెరికాలో ఉన్నత చదువులు చదివి ఉద్యోగం చేస్తున్నారు.

ఎమ్మెల్యే బండారు కృషితో నర్సిపూడి సబ్ స్టేషన్ నిర్మాణానికి రూ.3 కోట్లు మంజూరు.

ఆలమూరు అక్టోబర్ 13(ప్రజాజ్యోతి):ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కృషితో ఆలమూరు మండలంలోని నర్సిపూడి గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి సుమారు రూ.3 కోట్లు మంజూరయ్యాయి. నర్సిపూడి గ్రామస్తులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న సబ్ స్టేషన్ నిర్మాణానికి నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ లకు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సబ్ స్టేషన్ నిర్మాణంతో నర్సిపూడి పరిసర గ్రామాల ప్రజలకు లో వోల్టేజి తదితర విద్యుత్ సమస్యలు తీరనున్నట్లు ఆయన తెలిపారు.

చొప్పెల్ల గ్రామంలో కళ్యాణ మండపం చుట్టూ ప్రహరి గోడ నిర్మాణానికి భూమి పూజ చేసిన కూటమి నాయకులు.

ఆలమూరు అక్టోబర్ 13(ప్రజాజ్యోతి):ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామంలో కాపు కమ్యూనిటీ హాల్(కళ్యాణ మండపం)చుట్టూ ప్రహరి గోడ నిర్మాణానికి భూమి పూజ చేసిన కూటమి నాయకులు. గ్రామ పంచాయతీ కార్యాలయం పక్కన కట్టిన కళ్యాణ మండపం చుట్టూ నిర్మించబోయే ప్రహరి గోడ నిర్మాణానికి మంగళవారం ఉదయం కూటమి నాయకులు భూమి పూజ చేసారు.ఈ ప్రహరి గోడ నిర్మాణానికి మండల గ్రాంట్ నుండి రూ. 10 లక్షలు నిధులు మంజూరు అయ్యాయి.తూర్పు వైపు 34 మీటర్ల వెడల్పు, ఉత్తరం వైపు 44 మీటర్ల వెడల్పు,పడమర వైపు 35 మీటర్ల వెడల్పు తో మూడు వైపుల 5 అడుగుల ఎత్తుతో ఈ ప్రహరి గోడ నిర్మాణం ఉంటుందని ఇంజనీరింగ్ అసిస్టెంట్ తెలియజేసారు. ఈ ప్రహరి గోడ నిర్మాణం పూర్తయితే కళ్యాణ మండపానికి రక్షణ కలగడంతో పాటు, దాని పరిసరాలు మరింత క్రమబద్ధంగా ఉండేందుకు అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో కూటమి నాయకులు,పంచాయతీ, సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఈనెల 16న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం లో గరుడోత్సవం

గుంతకల్లు అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి): పట్టణంలోని రాజేంద్రనగర్ లో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో దసరా బ్రహ్మోత్సవాలలో భాగంగా 16 వ తేదీన శుక్రవారం సాయంత్రం నాలుగున్నర గంటల 30 శ్రీవారికి అత్యంత ప్రీతిపాత్రమైన గరుడోత్సవం ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించబడు ను. ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంలో భాగంగా మొట్టమొదటి సారిగా ఆగమ శాస్త్ర ప్రకారం వెదురు బొంగులతో తయారుచేసిన విశేషమైన పల్లకిపై గరుడ వాహనం పై కొలువుదీరిన శ్రీవారి కి విశేష పుష్ప అలంకరణతో పట్టణ వీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించ బడును. శ్రీవారి పల్లకి ఊరేగుతున్న సమయంలో శ్రీవారికి హారతులు ఇచ్చి పల్లకి పై కొలువుదీరిన స్వామి వారి పాదాల క్రింద వెళ్లి మొక్కిన యెడల కోరిన కోర్కెలన్నీ తీరి సకల శుభా లు చేకూరుతాయని భక్తుల ప్రగాఢమైన విశ్వాసం. ఆ దేవదేవుడి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుతూ, పురం మొత్తం సుఖశాంతులతో ఉండి అభివృద్ధి బాటలో ప్రయాణించాలని కోరుతూ ఈ ప్రత్యేక పూజా కార్యక్రమా న్ని ఏర్పాటు చేయడం జరిగింది. స్వామివారు పల్లకిపై ఊరేగుతున్న సమయంలో భక్తాదులు హారతులు ఇచ్చి శ్రీవారిని దర్శించుకొనుట శ్రేష్టమైనది. ఈ పల్లకి పై స్వామివారి ఊరేగింపు శ్రీవారి ఆలయం వద్ద నుండి టూ టౌన్ పోలీస్ స్టేషన్ మీదుగా 60 అడుగుల రోడ్డు రాయల్ సర్కిల్ పొట్టి శ్రీరాములు సర్కిల్ ,అపోలో సర్కిల్ , శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి దేవస్థానం మీదుగా, ఎన్టీఆర్ సర్కిల్ నుండి మార్కెట్ రోడ్, శివాలయం రోడ్డు మార్గంలో పాత గుత్తి రోడ్ మీదుగా శ్రీవారి ఆలయం వద్ద వరకు కొనసాగుతుంది. ఈ మార్గానికి ప్రక్కన ఉన్న భక్తాదులు ఈ ప్రాకార ఉత్సవం జరుగుతున్న సమయంలో అక్కడికి వచ్చి హారతులు ఇవ్వవలసిందిగా విజ్ఞప్తి. ఈ పల్లకి సేవలో పాల్గొనదలచిన భక్తాదులు యువకులు, సాంప్రదాయం నృత్యాలు భజనలు కోలాటం వంటి సేవలలో పాల్గొనదలచిన భక్తాదులు అందరూ శ్రీవారి ఆలయ కార్యాలయంలో పేరు నమోదు చేసుకుని అనంతపురం జిల్లాలోనే మొట్టమొదటిసారిగా నిర్వహిస్తున్న ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని శ్రీవారి కృపను పొందాలని శ్రీ వెంకటేశ్వర దేవస్థానం వారు తెలిపారు.

రాయచోటి నియోజకవర్గం (గాలివీడు మండలం)గాలివీడు టౌన్ ఆర్టీసీ బస్టాండ్ వెనుక ఉన్న సంతలో రూ.70 లక్షల వ్యయంతో నిర్మించనున్న మార్కెట్ యార్డ్ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి గారు మంగళవారం రోజు మధ్యాహ్నం మండలంలోని గాలివీడు టౌన్ ఆర్టీసీ బస్టాండ్ వెనుక ఉన్న సంతలో రూ.70 లక్షల వ్యయంతో నిర్మించనున్న మార్కెట్ యార్డ్ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న రాయచోటి నియోజకవర్గ టీడీపీ నాయకులు డాక్టర్ "మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి" గారు....గాలివీడు మండలం ప్రజల సౌకర్యార్థం నూతన మార్కెట్ యార్డ్ నిర్మించడం జరుగుతుంది అని పేర్కొన్నారు....ఈ కార్యక్రమంలో టీడీపీ మండల గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు....

బుడ్డాయి పల్లె 15 తేదీన శ్రీరామ ధ్వజస్తంభ ప్రతిష్ట ,,,,,

చెన్నూరు ప్రజా జ్యోతి అక్టోబర్ 13 చెన్నూరు మండలంలోని బుడ్డా యపల్లి గ్రామంలో 15వ తేదీ గురువారం ఉదయం కలశ ప్రతిష్ట, గణపతి పూజ జాలాది వాసం హోమాలు 16వ తేదీ శుక్రవారం శుక్రవారం ఉదయం కర్త పూజ బీజరత్న లోహాన్యాసము, ఉదయం7. 49 నిమిషాలకు ధ్వజ ప్రతిష్ట ఉదయం 9 గంటలకు ప్రాణ ప్రతిష్ట, తొమ్మిది గంటల 30 నిమిషాలకు పూర్ణ హారతి, కావున గ్రామం ప్రజలు, మండల ప్రజలు కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదల స్వీకరించి శ్రీరాముని వారి కృపకు పొందగలరని కోరుచున్నాము మధ్యాహ్నం 12 గంటలకు అన్న తర్పణం ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు తెలిపారు

దసరా శర్వన్న వరాత్రుల సందర్బంగా మంత్రి బీసీ జనార్దనరెడ్డిని సంన్మానించిన ఆర్యవైశ్య సంగం

కోవెలకుంట్ల:అక్టోబర్=13 ప్రజాజ్యోతి జై వాసవి కోవెలకుంట్ల ఆర్యవైశ్య సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని బీసీ జనార్దన్ రెడ్డి మినిస్టర్ ను కోవెలకుంట్ల జరిగే దసరా శరన్నవరాత్రులకి ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ పెండేకంటి సుబ్రహ్మణ్యం యువజన సంఘం ప్రెసిడెంట్ అభిలాష్, పెండేకంటి నాగరాజు, సముద్రాల సందీప్, రాజా రామయ్య భూమా నాగరాజు, భూమా సహిష్మని, నూకల వాసు, మనోహర్ కర్నాటి నాగేశ్వరరావు, రాజా నాగేశ్వరరావు పాండు అధిక సంఖ్యలో ఆర్యవైశ్యులు బీసీ జనార్దన్ రెడ్డిని కోవెలకుంట కు ఇన్వైట్ చేసి సంన్మానించారు

దసరా శర్వన్న వరాత్రుల సందర్బంగా మంత్రి బీసీ జనార్దనరెడ్డిని సంన్మానించిన ఆర్యవైశ్య సంగం

కోవెలకుంట్ల:అక్టోబర్=13 ప్రజాజ్యోతి జై వాసవి కోవెలకుంట్ల ఆర్యవైశ్య సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని బీసీ జనార్దన్ రెడ్డి మినిస్టర్ ను కోవెలకుంట్ల జరిగే దసరా శరన్నవరాత్రులకి ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ పెండేకంటి సుబ్రహ్మణ్యం యువజన సంఘం ప్రెసిడెంట్ అభిలాష్, పెండేకంటి నాగరాజు, సముద్రాల సందీప్, రాజా రామయ్య భూమా నాగరాజు, భూమా సహిష్మని, నూకల వాసు, మనోహర్ కర్నాటి నాగేశ్వరరావు, రాజా నాగేశ్వరరావు పాండు అధిక సంఖ్యలో ఆర్యవైశ్యులు బీసీ జనార్దన్ రెడ్డిని కోవెలకుంటకు ఇన్వైట్ చేసి సంన్మానించారు

నందికొట్కూరు 18వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా భార్గవ తేజ..!

బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, సమన్వయకర్త డాక్టర్ దారా సుధీర్ ఆశీస్సులతో ముందడుగు

ప్రజా జ్యోతి నందికొట్కూరు నందికొట్కూరు మున్సిపాలిటీ 18వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు భార్గవ తేజ సిద్ధమవుతున్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుడు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, పార్టీ సమన్వయకర్త డాక్టర్ దారా సుధీర్ ఆశీస్సులతో రాజకీయంగా ముందుకు సాగుతున్నారు.

15 ఏళ్లుగా రాజకీయ ప్రయాణం

భార్గవ తేజ గత 15 సంవత్సరాలుగా బైరెడ్డి సిద్ధార్థ రెడ్డితో కలిసి తన రాజకీయ ప్రయాణాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. సుదీర్ఘకాలంగా ఆయన వెంట నడుస్తూ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ తనదైన పాత్ర పోషించారు.

18వ వార్డుపై దృష్టి

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నందికొట్కూరు మున్సిపాలిటీ 18వ వార్డు నుంచి కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు భార్గవ తేజ ఆసక్తి చూపుతున్నారు. పార్టీ పెద్దల ఆశీస్సులతో ప్రజలకు మరింత చేరువ కావాలనే లక్ష్యంతో రాజకీయంగా ముందడుగు వేస్తున్నారు. 18వ వార్డులో తన రాజకీయ ప్రస్థానాన్ని మరింత బలోపేతం చేసుకుంటూ, రాబోయే ఎన్నికల్లో పోటీకి సిద్ధమవుతున్న భార్గవ తేజ అభ్యర్థిత్వంపై స్థానిక రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

నంద్యాల మండలంలో అన్ని జిల్లాల్లో గ్రామాల్లో ఉపాధి పనులు వెంటనే ప్రారంభించాలి

జాబ్ కార్డు ఉన్న ప్రతి ఉపాధి కూలికి పనులు కల్పించాలి

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

నంద్యాల:అక్టోబర్=13 ప్రజాజ్యోతి నంద్యాల మండలంలోని అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పథకాన్ని వెంటనే ప్రారంభించి జాబ్ కార్డు ఉన్న ప్రతి ఉపాధి కూలీకి ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని ఈరోజు నంద్యాల మండలం ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నంద్యాల మండల మహాసభ నంద్యాల సిఐటియు జిల్లా కార్యాలయంలో బండి రత్నమయ్య అధ్యక్షతన జరిగిన ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ నాయక్ సిఐటియు జిల్లా కార్యదర్శులు వెన్న బాల వెంకట్ డి లక్ష్మణులు పాల్గొని మాట్లాడుతూ ఎల్ నీ ఓ ప్రభావం వల్ల నంద్యాల మండలం కరువు మండలంగా ప్రకటించినప్పటికీ ఇప్పటివరకు కూడా ఉపాధి పనులు అన్ని గ్రామాల్లో ప్రారంభించకపోవడం వల్ల వ్యవసాయ కార్మికులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సాక్షాత్తు మన జిల్లా కలెక్టర్ మేడం అన్ని గ్రామాల్లో వెంటనే ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని ఆదేశించినప్పటికీ మండల ఏ పీ ఓ ఏ స్పందించకపోవడం చాలా దుర్మార్గంగా ఉందని వెంటనే నంద్యాల మండలం లోని అన్ని గ్రామాల్లో ఉపాధి పనులు ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు లేకుంటే వ్యవసాయ కార్మికులు అందరినీ కలుపుకొని ఆందోళన చేపడ తామని వారు హెచ్చరించారు అనంతరం నంద్యాల మండలం వ్యవసాయ కార్మిక సంఘం నూతన కమిటీని మహాసభ ఏఖగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది నూతన అధ్యక్షునిగా బంగారయ్య కార్యదర్శిగా చెరుకు కృష్ణ ఉపాధ్యక్షులుగా జయన్న బండి రత్నమయ్య, ప్రభుదాసు, సహాయ కార్యదర్శిగా రామకృష్ణ, నాగలక్ష్మి సునీల్ కుమార్, బసురున్ బి ఆంటోనీ కమిటీ సభ్యులుగా నూర్ భాషా, నాగలక్ష్మి, ఏ సంజీవరాయుడు, అశోక్ కుమార్ రంజాబి, తోపాటు 20 మందిని కమిటీ సభ్యులుగా ఏఖగ్రీవంగా ఎన్నుకున్నారు

వీఆర్ఏల సమ్మెకు మద్దతు తెలియజేసిన డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు.

ఆలమూరు అక్టోబర్ 13(ప్రజాజ్యోతి):మండల కేంద్రం ఆలమూరు తాసిల్దార్ కార్యాలయం ఎదుట గల ధర్నా చౌక్ లో గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం చేస్తున్న నిరవధిక సమ్మె మంగళవారం నాటికి 28వ రోజుకు చేరింది. ఆలమూరు మండల వీఆర్ఏల సంఘాం చేస్తున్న సమ్మెకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐక్య కాపునాడు ట్రెజరర్,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు వీఆర్ఏల సమ్మె చేస్తున్న శిబిరం వద్దకు వెళ్లి మద్దతు తెలియజేసి,తన సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చల్లా మాట్లాడుతూ నిత్యవసర ధరలు విపరీతంగా పెరిగిన ఈ రోజులలో వీఆర్ఏలకు ఇస్తున్న రూ. 10,500 జీతం ఏ మాత్రం సరిపోదని,ఈ జీతంతో ఇద్దరు ముగ్గురు పిల్లల ఉన్న వారు కుటుంబాన్ని పోషించడం చాలా కష్టం అని, వీఆర్ఏలు కోరుచున్నట్లు తెలంగాణలో ఇస్తున్న పే స్కేల్స్ ఇక్కడ కూడా కూటమి ప్రభుత్వం వీఆర్ఏలకు ఇవ్వాలని,వారికి కనీసం రూ. 30 వేలు జీతం ఇవ్వాలని, 28 రోజులుగా చేస్తున్న వీఆర్ఏల సమ్మెను విరమించేలా ప్రభుత్వం స్పందించాలని, వారి డిమాండ్స్ నెరవేర్చాలని డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు మండల గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం అధ్యక్షుడు తాతపూడి ఇషాక్, సెక్రటరీ కంతేటి శివరామారావు, ఉపాధ్యక్షుడు భువనగిరి ఏసు, సలహాదారుడు గూనపల్లి నాగేశ్వరరావు, ట్రెజరర్ కుందేటి శ్రీను, సభ్యులు యార్లగడ్డ జీవరత్నం, ఏడిద వెంకటాద్రి, బూరీగ మంగా లక్ష్మీ, చోడవరపు రామలక్ష్మి, కోట లక్ష్మీ, షేక్ బషీర్ బిబి,రొక్కాల దొరబాబు, మండల వీఆర్ఏలు పాల్గొన్నారు.

కేంద్ర ఎన్నికల సంఘం ఏకపక్ష వైఖరిని ఖండిస్తున్నాం

సీఈసీ జ్ఞానేష్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలి

మాల మహానాడు జేఏసీ డిమాండ్

నంద్యాల:అక్టోబర్ =13,ప్రజా జ్యోతి నంద్యాల జిల్లా ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేష్ కుమార్ స్వతంత్ర ప్రతిపతి కలిగిన ఎన్నికల వ్యవస్థను పక్కనపెట్టి, కేంద్రంలోని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వానికి జేబీ సంస్థగా వ్యవహరిస్తున్నారని మాల మహానాడు జేఏసీ తీవ్రంగా ధ్వజమెత్తింది. నంద్యాలలోని మాల మహానాడు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాల మహానాడు జేఏసీ రాష్ట్ర కార్యదర్శి, నంద్యాల జిల్లా ప్రెసిడెంట్ మరియు స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్‌లు మాట్లాడారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశంలోని దళితులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాలు (బీసీ) మరియు మైనార్టీల ఓట్లను విచక్షణారహితంగా తొలగిస్తూ రాజ్యాంగబద్ధమైన ఓటు హక్కును కాలరాస్తున్నారని విమర్శించారు. బహుజన వర్గాల ప్రాతినిధ్యానికి గండికొట్టేలా కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం మొండి వైఖరితో వ్యవహరిస్తుండటం అత్యంత విచారకరమని, ఈ చర్యలను యావత్ భారతదేశం తీవ్రంగా ఖండిస్తోందని వారు తెలిపారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడటంలో విఫలమై, అధికార పార్టీ ప్రయోజనాల కోసం పనిచేస్తున్న జ్ఞానేష్ కుమార్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని మాల మహానాడు నాయకులు డిమాండ్ చేశారు. రాజ్యాంగం కల్పించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల హక్కుల పరిరక్షణ కోసం మరియు ఓటు హక్కు పరిరక్షణకై మాల మహానాడు ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మాల మహానాడు జేఏసీ రాష్ట్ర కార్యదర్శి దస్తగిరి,నంద్యాల జిల్లా ప్రెసిడెంట్ బండి దేవాంతకుడు స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ వైసీ పుల్లయ్య, మరియు యువజన జిల్లా అధ్యక్షుడు బండి దేవదాసు,నంద్యాల జిల్లా మాల మహానాడు ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

కార్యకర్తల సమ్మేళనం విజయవంతం



కుక్కునూరు,ప్రజా జ్యోతి,అక్టోబర్ 13 : మండలంలోని వైసీపీ కార్యకర్తల సమ్మేళనం విజయవంతం అయింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోలవరం నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ తెల్లం బాలరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,చంద్రబాబు ప్రభుత్వంలో ప్రతి అభివృద్ధి పదం వెనకబడింద ని,ప్రజలకు ఇళ్ల వద్దకు చేరాల్సిన పథకాలు ఆయన చుట్టూనే తిరుగుతున్నాయని అరకొర పథకాలతో ఆపసోపాలు పడుతూ ప్రభుత్వాన్ని నెట్టుకొస్తున్నారని కూటమి ప్రభుత్వాన్ని విమర్శించారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో ప్రతి కార్యకర్త కష్టపడి మండలం లో వైసిపి సత్తా చాటాలని పిలుపునిచ్చారు. కష్టపడ్డ కార్యకర్తకు పార్టీ ప్రత్యేక గుర్తింపునిస్తుందని రానున్న రోజుల్లో పార్టీలో మంచి భవిష్యత్తు ఉంటుందని కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. ఐదు సంవత్సరాలు ఎంపీటీసీ, జడ్పిటిసిలుగా సేవలందించిన సభ్యులను గుర్తించి సన్మానం చేశారు. పార్టీ దృష్టిలో అందరూ సమానమేనని ప్రతి ఒక్క కార్యకర్త స్థానిక ఎన్నికల్లో అహర్నిశలు శ్రమించి పార్టీ విజయం పట్ల ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తాండ్ర రాజేష్, మాజీ అధ్యక్షులు నరసింహారాజు పార్టీ సీనియర్ నాయకులు ముప్పాల సత్యనారాయణ,చిన్న కృష్ణంరాజు, రావి వినోద్,మల్లెల చంటి, బిక్కసాని ఉమేష్ బాబు రాయి సత్యనారాయణ,ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిలక భాను ప్రసాద్, యువజన విభాగ అధ్యక్షుడు నవీన్ వర్మ,పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు అండగా ఏపీఆర్డీసీ డైరెక్టర్ వెన్నా శివ

--ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా సూచనల మేరకు ఆర్థిక సహాయం, నిత్యావసర సరుకుల పంపిణీ

కాకినాడ జిల్లా అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా సూచనల మేరకు కత్తిపూడి కొండవారిపేట వీధిలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధమై నిరాశ్రయులైన బాధిత కుటుంబానికి రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే నిత్యావసర సరుకులు, బియ్యం, దుప్పట్లు పంపిణీ చేసి బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో కత్తిపూడి సొసైటీ చైర్మన్ గాబు కృష్ణమూర్తి, కత్తిపూడి టీడీపీ అధ్యక్షుడు కేలంగి జన, మాజీ ఎంపీటీసీ కంచిబోయిన శ్రీను, నీటి సంఘం అధ్యక్షుడు దేశీలంక వెంకటరమణ, హైస్కూల్ చైర్మన్ వైభోయిన నాని, నక్కా శ్రీను, చోడపునీడి బాబ్జి, వీఆర్వో పాండవులు పాల్గొన్నారు.

వివిద అలంకరణలో భక్తులకు అమ్మవారు దర్శనం

నంద్యాల: దొర్నిపాడు :అక్టోబర్ =13 ప్రజాజ్యోతి దొర్నిపాడుమండలంలోని అమ్మిరెడ్డి నగర గ్రామంలో సీతారాముల దేవాలయం నందు నవరాత్రుల సందర్భంగ గ్రామ ప్రజలు, గ్రామ పెద్దల సహకారంతో అమ్మవారిని కొలువుచేసుకొనినవరాత్రుల కార్యక్రమాలనునిర్వహించారు మంగళవారం వివిద అలంకరణలో అమ్మవారు దర్శనమిచ్చారు, గాయత్రీదేవి అమ్మవారికి కుంకుమార్చన, శ్రీ లక్ష్మీ గణపతి హోమం, మహామంగళహారతి, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించామనిఅర్చకులు ఇంద్రగంటి లక్ష్మీకాంత్ శర్మ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీశ్రీ గాయత్రీ దేవి సకల మంత్రాలకు మూలమైన శక్తిగా వేదమాతగా ప్రసిద్ధి, గాయత్రి అమ్మవారి ముఖంలో అగ్ని, శిరస్సులో బ్రహ్మదేవుడు, హృదయంలో శ్రీ మహావిష్ణువు కొలువై ఉంటారని పురాణాల్లో ఉందనీ ఈ ఉపాసన చేసేవారిలో బుద్ధి, తేజస్సు వృద్ధి చెందుతుంది. గాయత్రి మంత్ర జపం,వివిద అలంకారంలో ఉన్న అమ్మవారిదర్శనం నాలుగు వేదాలు పారాయణం చేసినంత ఫలితాన్నిస్తుందన్నారు. గాయత్రీదేవిని దర్శించుకుంటే సకల మంత్ర సిద్ధిఫలం పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు చక్రవర్తి నాయుడు నర్సారెడ్డి, ప్రజలు, భక్తులు మహిళలు, పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మ పూజలో పాల్గొన్నారు

వీఆర్ఏల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి!

మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి బనగానపల్లె మండల వీఆర్ఏ సంఘం వినతిపత్రం

బనగానపల్లె, :అక్టోబర్ =13: ప్రజాజ్యోతి బనగానపల్లె మండల గ్రామ రెవెన్యూ సహాయకుల (వీఆర్ఏ) న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరుతూ, బనగానపల్లె మండల వీఆర్ఏ సంఘం అధ్యక్షుడు ఆధ్వర్యంలో రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి గారికి ఈరోజు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వీఆర్ఏలు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి, ప్రభుత్వం తక్షణమే స్పందించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

వీఆర్ఏల ప్రధాన డిమాండ్లు:

తెలంగాణ తరహాలో వేతన స్కేలు అమలు చేయాలి.నామినీ వీఆర్ఏలను రెగ్యులరైజ్ చేయాలి. అర్హులైన వీఆర్ఏలకు 70 శాతం ప్రమోషన్లు కల్పించాలి. వీఆర్ఏల కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టాలి. 402 జీఓను సడలించి, అటెండర్, కంప్యూటర్ ఆపరేటర్, వాచ్‌మెన్ పోస్టుల భర్తీలో వీఆర్ఏలకు ప్రాధాన్యత కల్పించాలి. వీఆర్ఏలు దీర్ఘకాలంగా తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నారని, ప్రభుత్వం ఇకనైనా నిర్లక్ష్యం వీడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంఘం నాయకులు కోరారు. వీఆర్ఏల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇచ్చి, నిర్దిష్ట గడువులోగా డిమాండ్లను నెరవేర్చాలని బనగానపల్లె మండల వీఆర్ఏ సంఘం డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో బనగానపల్లె మండల వీఆర్ఏ సంఘం అధ్యక్షుడు మరియు సంఘం నాయకులు,తదితర వీఆర్ఏ లు పాల్గొన్నారు.

ఎస్ అగ్రహారం కనకదుర్గమ్మ గుడికి మైక్ సెట్ సమకూర్చిన చిలుకూరు రామకుమార్

రౌతులపూడి, అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి న్యూస్):కాకినాడ జిల్లా బిజెపి పూర్వ అధ్యక్షులు మరియు ఏలూరు జిల్లా ఇంచార్జి శ్రీ చిలుకూరు రామకుమార్ గారు రౌతులపూడి మండలం ఎస్. అగ్రహారం గ్రామంలో వేంచేసియున్న శ్రీ శ్రీ శ్రీ కనకదుర్గమ్మ తల్లి దేవాలయానికి ప్రత్యేకంగా మైక్ సెట్‌ను వితరణగా అందజేశారు.గ్రామంలోని కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో భక్తులకు పూజా కార్యక్రమాలలో మరియు విశేష పర్వదినాలలో సౌకర్యవంతం గా ఉండేలా ఈ మైక్ సెట్‌ను ఆలయ కమిటీకి సమకూర్చడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శ్రీ అల్లు రాజుబాబు సమక్షంలో ఈ వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామ ప్రజలు శ్రీ చిలుకూరు రామకుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు శ్రీ రామకుమార్ గారికి మరియు వారి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ ఉండాలని గ్రామస్థులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలని తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత.

ఆలమూరు అక్టోబర్ 13(ప్రజాజ్యోతి):రేషన్ డీలర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఆలమూరు మండల రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ కందుల కుశరాజుకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ.. 2019లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి జారీ చేసిన జీవో నంబర్ 5ను అమలు చేసి తమకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గోనె సంచుల రూపంలో రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.ఇప్పటికే అధిక పనిభారంతో ఇబ్బందులు పడుతున్న రేషన్ డీలర్లపై అదనపు భారం మోపకుండా, సంబంధిత పనులను ఇతరులకు అప్పగించాల ని కోరారు. తమ డిమాండ్లను పరిశీలించి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ప్రభుత్వాని కి విజ్ఞప్తి చేశారు.డీలర్ల సమస్యలపై తహసీల్దార్ సానుకూలంగా స్పందించారని, ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చినట్లు సంఘ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు ఎస్. గోపాలకృష్ణ, కె. జయరాజు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ బాల త్రిపుర అందరి దేవి అలంకరణలో అమ్మవారు,

చెన్నూరు ప్రజా జ్యోతి అక్టోబర్ 13 చెన్నూరు గ్రామంలో పడమటి వీధిలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి ఆలయంలో మంగళవారం శ్రీ గణపతి పూజ అభిషేకము అమ్మవారి కుంకుమ పూజ పలిలిలి మార్చిన తో పూజలు మొదలవుతుంది మీ బాల త్రిపుర సుందరి దేవి అలంకరణలో అమ్మవారు కనిపిస్తారు,శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరాలయం నందు మంగళవారం అమ్మవారు అన్నపూర్ణ దేవి అలంకరణలో కనిపిస్తారు, మూడవ రోజు అయిన నవరాత్రులు ఉత్సవాల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు

చైర్మన్ పీఠానికి నాయి బ్రాహ్మణ నాయకుడు మంగలి అల్లూరి కృష్ణ భార్య లక్ష్మీదేవి సిద్ధం...!?

బైరెడ్డి సిద్ధార్థ రెడ్డిపై నమ్మకంతో వైసీపీలోనే కొనసాగినందుకు గుర్తింపు!

పార్టీ కష్టకాలంలోనూ వెన్నంటి నిలిచిన కుటుంబానికి రాజకీయంగా ప్రాధాన్యత దక్కేనా? నందికొట్కూరు రాజకీయాల్లో ఆసక్తికర చర్చ!

ప్రజా జ్యోతి నందికొట్కూరు నందికొట్కూరు మున్సిపాలిటీ రాజకీయాల్లో చైర్మన్ పదవిపై ఆసక్తికర చర్చ మొదలైంది. నాయి బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన మాజీ కౌన్సిలర్ మంగలి అల్లూరి కృష్ణ భార్య లక్ష్మీదేవి పేరు చైర్మన్ పదవికి సంబంధించి తెరపైకి రావడం స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డిపై నమ్మకంతో పార్టీ కష్టకాలంలోనూ వైసీపీని వీడకుండా కొనసాగిన అల్లూరి కృష్ణ కుటుంబానికి తగిన గుర్తింపు లభించనుందనే చర్చ రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

బైరెడ్డి సిద్ధార్థ రెడ్డిపై నమ్మకమే బలం!

నందికొట్కూరు పట్టణంలోని మూడో వార్డు నుంచి మాజీ కౌన్సిలర్‌గా గుర్తింపు పొందిన మంగలి అల్లూరి కృష్ణ తన రాజకీయ ప్రయాణంలో బైరెడ్డి సిద్ధార్థ రెడ్డిపై ఉన్న నమ్మకానికే ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలుస్తోంది. రాజకీయ పరిస్థితులు మారినా, పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా నాయకత్వంపై తనకున్న విశ్వాసాన్ని కొనసాగించడం ఆయన ప్రత్యేకతగా ఆయన అనుచరులు పేర్కొంటున్నారు.

పార్టీ కష్టకాలంలోనూ వీడని అనుబంధం!

వైఎస్సార్‌సీపీ అధికారాన్ని కోల్పోయిన తర్వాత కూడా పార్టీని వీడకుండా కొనసాగిన అల్లూరి కృష్ణ, బైరెడ్డి సిద్ధార్థ రెడ్డిపై ఉన్న విశ్వాసంతోనే వైసీపీలో కొనసాగినట్లు తెలిపారు. పార్టీ పట్ల విధేయతను చాటుకున్న తమ కుటుంబానికి రాజకీయంగా గుర్తింపు లభిస్తుందనే ఆశాభావం ఆయన వర్గాల్లో వ్యక్తమవుతోంది.

చైర్మన్ పీఠంపై లక్ష్మీదేవి పేరు!

మున్సిపల్ చైర్మన్ పదవికి మంగలి అల్లూరి కృష్ణ భార్య లక్ష్మీదేవి పేరు వినిపిస్తుండటంతో నందికొట్కూరు రాజకీయాల్లో కొత్త చర్చ మొదలైంది. నాయి బ్రాహ్మణ సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం కల్పించే దిశగా నాయకత్వం నిర్ణయం తీసుకుంటుందా? లక్ష్మీదేవికి అవకాశం లభిస్తుందా? అన్న అంశాలపై స్థానికంగా ఆసక్తి నెలకొంది.

నాయి బ్రాహ్మణ సామాజిక వర్గానికి గుర్తింపు దక్కేనా?

సామాజిక వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించే అంశం స్థానిక రాజకీయాల్లో కీలకంగా మారుతోంది. ఈ నేపథ్యంలో లక్ష్మీదేవికి చైర్మన్ పదవిలో అవకాశం లభిస్తే నాయి బ్రాహ్మణ సామాజిక వర్గానికి రాజకీయంగా ప్రాధాన్యత లభించినట్లవుతుందని ఆ వర్గానికి చెందిన కొందరు అభిప్రాయపడుతున్నారు.

బైరెడ్డి నిర్ణయంపై సర్వత్రా ఆసక్తి!

నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ పదవికి సంబంధించి లక్ష్మీదేవి పేరు చర్చలోకి రావడంతో బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి నిర్ణయంపై రాజకీయ వర్గాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి. పార్టీ పట్ల విధేయత చూపిన కుటుంబానికి ప్రాధాన్యత లభిస్తుందా? నాయి బ్రాహ్మణ సామాజిక వర్గానికి అవకాశం కల్పిస్తారా? లక్ష్మీదేవికి చైర్మన్ పీఠం దక్కుతుందా? అన్న ప్రశ్నలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి.మొత్తానికి, బైరెడ్డి సిద్ధార్థ రెడ్డిపై నమ్మకంతో వైసీపీలో కొనసాగిన మాజీ కౌన్సిలర్ మంగలి అల్లూరి కృష్ణ కుటుంబానికి రాజకీయంగా గుర్తింపు లభిస్తుందా? ఆయన భార్య లక్ష్మీదేవి నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని అధిరోహిస్తారా? అన్నది రానున్న రాజకీయ పరిణామాలపై ఆధారపడి ఉంది. అయితే, లక్ష్మీదేవి పేరుపై అధికారిక ప్రకటన వెలువడే వరకు ఈ అంశాన్ని రాజకీయ చర్చగానే పరిగణించాల్సి ఉంటుంది.

గొల్లప్రోలులో వైభవంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు!

అన్నపూర్ణ దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు.. భక్తిశ్రద్ధలతో బోనాల ఊరేగింపు

గొల్లప్రోలు (ప్రజా జ్యోతి) గొల్లప్రోలు పట్టణంలోని కర్ణం గారి తోటలో దేవీ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మూడో రోజు అమ్మవారు అన్నపూర్ణ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని వివిధ పుష్పాలతో, విశేష ఆభరణాలతో సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.నవరాత్రి ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా బోనాల కార్యక్రమం నిలిచింది. మహిళలు సంప్రదాయబద్ధంగా తలపై బోనాలు ధరించి అమ్మవారిని స్మరిస్తూ భక్తిపారవశ్యంతో ఊరేగింపులో పాల్గొన్నారు. గొల్లప్రోలు పట్టణంలోని ప్రధాన రహదారితో పాటు పలు వీధుల గుండా బోనాల ఊరేగింపు వైభవంగా సాగింది. మంగళవాయిద్యాలు, అమ్మవారి నామస్మరణలు, భక్తుల కోలాహలంతో పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. ఊరేగింపును తిలకించేందుకు స్థానికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.ఈ ఉత్సవాల్లో ఆలయ కమిటీ చైర్మన్ గంగబాబు, జనసేన పార్టీ సీనియర్ నాయకుడు, మాధురి విద్యాసంస్థల అధినేత కడారి తమ్మయ్య నాయుడు తదితర ప్రముఖులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఉత్సవాలు సజావుగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా కడారి తమ్మయ్య నాయుడు మాట్లాడుతూ.. దేవీ నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావాన్ని, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడంతో పాటు సంప్రదాయాలు, సంస్కృతిని భావితరాలకు అందించేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో గొల్లప్రోలు ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.భక్తుల జయజయ ధ్వానాలు, మంగళవాయిద్యాల నడుమ కర్ణం గారి తోటలో దేవీ నవరాత్రి ఉత్సవాలు ఉత్సాహభరితంగా కొనసాగుతున్నాయి.

కష్టకాలంలో పార్టీ జెండా మోసిన గుండ్ర సుబ్బారావుకు చైర్మన్ పీఠం దక్కేనా..?

20 ఏళ్లుగా టీడీపీకి సేవలు.. పవన్ కళ్యాణ్ గెలుపు కోసం కృషి.. సముచిత గుర్తింపు కోసం పార్టీ శ్రేణుల ఎదురుచూపు!

గొల్లప్రోలు (ప్రజా జ్యోతి) గొల్లప్రోలు మున్సిపల్ చైర్మన్ పదవిపై రాజకీయ వర్గాల్లో చర్చ కొనసాగుతున్న నేపథ్యంలో, పట్టణ టీడీపీ అధ్యక్షుడు గుండ్ర సుబ్బారావు పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. గత 20 ఏళ్లుగా తెలుగుదేశం పార్టీకి అంకితభావంతో పనిచేస్తూ, కష్టకాలంలోనూ పార్టీని వీడకుండా కార్యకర్తలకు అండగా నిలిచిన నాయకుడిగా ఆయన అనుచరులు సుబ్బారావును గుర్తుచేస్తున్నారు. ఈ నేపథ్యంలో రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఆయనకు చైర్మన్‌గా అవకాశం దక్కుతుందా? అనే ప్రశ్న స్థానిక టీడీపీ శ్రేణుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.

పార్టీ కష్టకాలంలోనూ వెన్నంటి..

గొల్లప్రోలులో తెలుగుదేశం పార్టీకి రాజకీయంగా సవాళ్లు ఎదురైన సమయంలోనూ సుబ్బారావు పార్టీని వీడకుండా కార్యకర్తలతో కలిసి పనిచేశారని ఆయన అనుచరులు చెబుతున్నారు. పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో కృషి చేస్తూ, నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం కోసం నిరంతరం ప్రయత్నించారని పేర్కొంటున్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కంటే పార్టీ ప్రయోజనాలకే ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్న నాయకుడిగా ఆయనకు గుర్తింపు ఉందని పార్టీ వర్గాలు అంటున్నాయి.

పవన్ కళ్యాణ్ గెలుపు కోసం కృషి..

గత సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా పోటీ చేసిన పవన్ కళ్యాణ్ విజయానికి పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు సుబ్బారావు తనవంతు కృషి చేశారని టీడీపీ శ్రేణులు చెబుతున్నాయి. గొల్లప్రోలు పట్టణంలో కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ కూటమి విజయానికి పనిచేశారని పేర్కొంటున్నాయి. పట్టణంలోని వార్డుల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయడంలోనూ ఆయన కీలకంగా వ్యవహరించారని ఆయనకు మద్దతుగా ఉన్న నాయకులు, కార్యకర్తలు చెబుతున్నారు.

చైర్మన్ పదవిపై ఆశలు..

గొల్లప్రోలు మున్సిపల్ చైర్మన్ పదవిని కూటమిలో ఏ పార్టీకి కేటాయిస్తారనే అంశంపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. ఒకవేళ టీడీపీకి అవకాశం దక్కితే, దీర్ఘకాలంగా పార్టీకి సేవలందిస్తున్న గుండ్ర సుబ్బారావుకు ప్రాధాన్యత ఇస్తారా? ఆయన సేవలను గుర్తించి సముచిత బాధ్యతలు అప్పగిస్తారా? అన్న చర్చ స్థానికంగా సాగుతోంది.కష్టకాలంలో పార్టీ కోసం పనిచేసిన నాయకులను గుర్తించి తగిన బాధ్యతలు అప్పగిస్తే కార్యకర్తల్లో మరింత ఉత్సాహం పెరుగుతుందని సుబ్బారావు అనుచరులు అభిప్రాయపడుతున్నారు. అయితే చైర్మన్ అభ్యర్థిత్వంపై పార్టీ అధిష్టానం నుంచి ఇప్పటివరకు అధికారిక ప్రకటన వెలువడలేదు.

అధిష్టానం నిర్ణయంపైనే ఉత్కంఠ..

గొల్లప్రోలు మున్సిపల్ చైర్మన్ పదవి విషయంలో కూటమి పెద్దలు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. టీడీపీకి అవకాశం వస్తే గుండ్ర సుబ్బారావు పేరు పరిశీలనలోకి వస్తుందా? ఆయనకు ఇన్నేళ్ల పార్టీ సేవకు గుర్తింపు లభిస్తుందా? అనేది వేచి చూడాల్సి ఉంది.కష్టకాలంలో పార్టీ జెండాను మోసిన నాయకుడికి సముచిత గుర్తింపు దక్కాలని కోరుకుంటున్న టీడీపీ శ్రేణుల ఆకాంక్షలు నెరవేరుతాయా? అన్నది రాబోయే రోజుల్లో తేలనుంది.

నేడేరండి తనివి తీరాచుచోద్దాం రండి!..

పాపికొండల విహారం!..
మరో ప్రపంచం ఎక్కడోలేదు!..
పాపికొండల ఉంది!..
సుమారు 6గంటలుసాగే జలవిహారం ఓఅద్భుతం!..

వరరామచంద్రాపురం, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి ప్రతినిధి) పాపికొండల అందాలు జలవిహారం ప్రారంభించారు. ప్రకృతి ఒడిలో అందాలను తిలకించేందుకు పర్యాటకులు శుభవార్త అందింది. చింతూరు, సబ్ కలెక్టర్, ఐ.టి.డి.ఏ, ప్రాజెక్టు అధికారి, చిట్టపులి నరేంద్ర పడాల్,చింతూరు డివిజన్ డీఎస్పీ పోలీస్ శాఖ, అధికారి ఉదయ పావని,సోమవారం, "బోట్ల" సామర్థ్యాలను పరిశీలించి,అనుమతి ఇచ్చారు. నియమ నిబంధనలను తూచాతప్పకుండా పాటించాలని,సూచించడంతో బోట్ యజమానులతో పాటు జీవనోపాధి కోసం బోటులో, పనిచేసే సిబ్బంది సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలు కఠినతరం చేశారు.లైఫ్ జాకెట్, పరిమిత మించి వద్దని సూచించారు. సెల్ఫీలుతో జాగ్రత్తగా ఉండాలని, సూచించారు. పాపికొండల, జల విహారం, గోదావరిలో, చేస్తున్నంత సేపు రెప్పవాల్సకుండా చూసినా తనివి తీరని అద్భుతమైన అందాలను చూడోచ్చు. మనస్సుకు హత్తుకునే సోయగాలు, చల్లని వాతావరణం, చుట్టూ పచ్చని కొండలు, మనుషులను కట్టిపడేసే ప్రకృతి ఒడిలో సహజత్వానికి దగ్గరగా అద్భుతమైన అందాలు కనువిందుచేస్తాయి. ఈ అందాలను తిలకించేందుకు తెలంగాణ, చత్తీష్గడ్, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్ నలు మూలల నుండి టూరిస్టులు పాపికొండల విహారాన్ని తనివితీరా విహారించేందుకు ప్రకృతి ప్రేమికులు ఇక్కడికి వస్తారంటే ఇది ఎంత స్పెషలో, టూరిస్టులకు అర్ధమవుతుంది.ఒక్కసారైనా పాపికొండల విహారంచూస్తే మళ్లీ,మళ్లీ,చూడాలనే ఉత్సహం కలుగుతుందని, ఎన్నిసార్లు చూసినా తరగని అందాలు పాపికొండల సొంతం.ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో అద్భుతాలు, ఉంటాయి.అసలు దట్టమైన అడవిలో,కొండకొనల్లో సాగే పాపికొండల విహారయాత్ర ఒక కొత్త అనుభూతిని కలిగిస్తుంది.

విహారయాత్రతో ఎన్నో కుటుంబాలకు ఉపాధి!..

పాపికొండల విహారం, ఎన్నో వందల కుటుంబాలకు జీవనోపాధి. మ్యాజిక్, ఆటో, బోట్ డ్రైవర్లు, బోట్ సిబ్బంది, గుమస్తాలు, వర్కర్లు, వంటవాళ్ళు, వడ్డించే వాళ్ళు గైడ్స్, వ్యాపారులు, ఇలా ఎన్నో కుటుంబాలు, జీవనో పాధి పొందుతున్నారు. నిజం చెప్పాలంటే పాపికొండల విహారయాత్ర మరో ప్రపంచంలో విహారించిన అనుభూతిని ఆస్వాదించొచ్చు...

వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో వైభవంగా వేడుకలు

:-అన్నపూర్ణ దేవిగా అమ్మవారి దివ్య దర్శనం

కౌతాళం అక్టోబర్ 13 ప్రజాజ్యోతి స్థానిక శ్రీ శ్రీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత 'అన్నపూర్ణాదేవి' అలంకారంలో భక్తులకు కనువిందుగా దర్శనమిచ్చారు. అమ్మవారి దివ్య మంగళ స్వరూపాన్ని దర్శించుకునేందుకు మండల నలుమూలల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు.

విశేష అభిషేకాలు - కుంకుమార్చనలు:

ఉదయం నుంచే ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. వేద పండితుల మంత్రోచ్ఛారణలు, జయజయధ్వానాల నడుమ అమ్మవారికి శాస్త్రోక్తంగా పంచామృత అభిషేకం, సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. అనంతరం వివిధ రకాల సుగంధ పుష్పాలు, విశేష స్వర్ణాభరణాలతో అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరించి, ధూపదీప నైవేద్యాలు సమర్పించారు. మంగళవాయిద్యాల నడుమ స్వామి, అమ్మవార్లకు వేద పండితులు మహా మంగళహారతి ఇచ్చారు. భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాద వితరణ చేశారు.

కనులపండువగా పల్లకోత్సవం:

సాయంత్రం వేళ ఆలయ ప్రాంగణంలో పల్లకోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. విద్యుద్దీపాలు, రంగురంగుల పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించిన పల్లకిలో అమ్మవారి ఉత్సవ మూర్తిని ఉంచి, ఆలయ పురవీధుల్లో ఊరేగించారు. మహిళల మంగళ హారతులు, భక్తుల కోలాటాల నడుమ సాగిన ఈ ఊరేగింపు భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆర్యవైశ్య ప్రముఖులు, మహిళలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.

గిరిజన యువత వాలీబాల్ టోర్నమెంట్ కు కంబాల రూ.25 వేలు ఆర్ధిక సహాయం

గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) అక్టోబర్ 13: పోలవరం జిల్లా, రంపచోడవరం మండలం చిన్న గెద్దాడ గ్రామంలో గిరిజన యువత ఆధ్వర్యంలో నిర్వహించనున్న వాలీబాల్ టోర్నమెంట్కు విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1కంబాల శ్రీనివాసరావు రూ. 25 వేలు ఆర్ధిక సహాయం అందించారు. రంపచోడవరం, మారేడుమిల్లి, దేవిపట్నం మూడు మండలాల గిరిజన యువత కలిసి కంబాల వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని, ఇందుకు సహకారం అందించాలని, గిరిజన యువత గోకవరం సీఎండీ లే అవుట్లోని కంబాల శ్రీనివాసరావు కార్యాలయానికి వచ్చి కోరారు. సానుకూలంగా స్పందించిన ఆయన టోర్న మెంట్ నిర్వహణకు రూ.25 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ, క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐకమత్యం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు. గిరిజన యువతలో ఎంతో ప్రతిభ దాగి ఉందని, వారికి తగిన అవకాశాలు కల్పిస్తే రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించగలరని అన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రీడలు, విద్యతో పాటు సామాజిక సేవలోనూ ముందుండాలని సూచించారు. గిరిజన యువత నిర్వహిస్తున్న క్రీడా కార్యక్రమాలకు తన వంతు సహకారం అందించడం సంతోషంగా ఉందని, యువత అభివృద్ధికి, వారి ప్రతిభను వెలికితీసేందుకు ఎల్లప్పుడూ ప్రోత్సాహం అందిస్తానని తెలిపారు. క్రీడా టోర్న మెంట్కు ఆర్థిక సహాయం అందించిన కంబాల శ్రీనివాస రావుకు గిరిజన యువత కృతజ్ఞతలు తెలిపారు.

విపత్తులను ఎదుర్కొనేందుకు ముందస్తు సన్నద్ధత అవసరం కలెక్టర్

బాపట్ల అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) విపత్తుల వల్ల జరిగే నష్టాలను తగ్గించేందుకు ప్రజలు ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ, అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ సూచించారు. విపత్తులను ఎదుర్కొనే సన్నద్ధత ప్రతి ఇంటి నుంచే ప్రారంభం కావాలని పేర్కొన్నారు.అంతర్జాతీయ విపత్తు ప్రమాద తగ్గింపు దినోత్సవాన్ని పురస్కరించుకుని దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో మంగళవారం బాపట్ల కలెక్టరేట్లో నిర్వహించిన సంతకాల సేకరణ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికంగా సంభవించే విపత్తులపై అవగాహన పెంచుకోవడంతో పాటు, ముందస్తు హెచ్చరికలను నిర్లక్ష్యం చేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతి కుటుంబం విపత్తులను ఎదుర్కొనేందుకు అవసరమైన ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలన్నారు.విపత్తుల సమయంలో నష్టాలను తగ్గించేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా నిస్సహాయులు, బాధితులకు సహాయం అందిస్తూ సమష్టిగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. నీటి పొదుపు, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని, ముందస్తు చర్యలతో విపత్తుల ప్రభావాన్ని తగ్గించవచ్చని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికీ రక్షణ కల్పించేలా సమాజం అప్రమత్తంగా ఉన్నప్పుడే విపత్తులను సమర్థంగా ఎదుర్కోగలమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డీఆర్వో లవన్న, మున్సిపల్ కమిషనర్ హాసిని, దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఏరియా కోఆర్డినేటర్లు వేము భగవాన్ దాస్, నూతలపాటి శ్రీలత, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల మధ్య చిరువ్యాపారులతో ఎమ్మెల్యే మాటామంతీ

బాపట్ల అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) పట్టణ అభివృద్ధిలో భాగంగా బాపట్ల మున్సిపాలిటీ పరిధిలోని 34వ వార్డులో సుమారు 85.80 లక్షల రూపాయల నిధులతో నిర్మించనున్న సిమెంట్ రహదారుల పనులకు ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు శంకుస్థాపన చేశారు. జీబీసీ రోడ్డులోని క్రిస్టియన్ భవన్ వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం. హాసిని, పట్టణ అధ్యక్షుడు మందపాటి ఆంద్రెయ, మాజీ పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, 34వ వార్డు ప్రెసిడెంట్ గావిని హరి ప్రసాద్, స్థానిక నాయకులు, టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.అనంతరం పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలను ముగించుకుని వెళ్తున్న ఎమ్మెల్యే మార్గమధ్యంలో చెరకు రసం, కొబ్బరి బోండాల దుకాణం వద్ద ఆగారు. అక్కడ చిరువ్యాపారులతో కొద్దిసేపు ముచ్చటిస్తూ వారి యోగక్షేమాలు, ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్వయంగా చెరకు రసం తీసుకుని తాగడంతో పాటు కొబ్బరి నీళ్లు తాగి సేదతీరారు. అభివృద్ధి పనుల పర్యటనలో భాగంగా స్థానిక వ్యాపారులతో ఎమ్మెల్యే మాట్లాడిన తీరు అక్కడివారి దృష్టిని ఆకర్షించింది.

దసరా బన్నీ ఉత్సవాలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

దేవరగట్టులో వివిధ శాఖల అధికారుల సమీక్ష

హొళగుంద, అక్టోబర్ 13, ప్రజా జ్యోతి న్యూస్ - రాబోయే దేవరగట్టు దసరా బన్నీ ఉత్సవాలను దృష్టిలో ఉంచుకుని భక్తుల భద్రతకు అవసరమైన చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా దేవరగట్టు ఆలయ పరిసరాల్లో సంబంధిత శాఖల అధికారులు సమావేశమై భద్రతా ఏర్పాట్లపై చర్చించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ, రోడ్లు మరియు భవనాల శాఖ అధికారులు, వైద్యాధికారులు, స్థానిక తహసీల్దార్ (ఎమ్మార్వో), విద్యుత్ శాఖ ఏఈ,ఎస్సై దిలీప్ కుమార్ గురజాల,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఉత్సవాల సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్య సేవలు, విద్యుత్ సౌకర్యాలు, రహదారుల నిర్వహణ, పారిశుద్ధ్యం తదితర అంశాలపై సమన్వయంతో పనిచేయాలని చర్చించారు.

క్రీడలతో యువతలో క్రమశిక్షణ, ఐక్యత..

దసరా కబడ్డీ పోటీలకు ఈబీజీ గోవింద్ గౌడ్ ప్రోత్సాహం..

హొళగుంద,అక్టోబర్ 13, ప్రజా జ్యోతి న్యూస్ - దసరా పండుగను పురస్కరించుకొని మండల పరిధిలోని సుళవాయి గ్రామంలో ఈ నెల 18 నుంచి 21వ తేదీ వరకు నిర్వహించనున్న మండలస్థాయి కబడ్డీ టోర్నమెంట్కు టీడీపీ సీనియర్ నాయకుడు ఈబీజీ గోవింద్ గౌడ్ తన వంతు ప్రోత్సాహాన్ని అందించారు. టీడీపీ యువ నాయకుడు ఈబీజీ రాజేంద్ర గౌడ్తో కలిసి టోర్నమెంట్లో మొదటి బహుమతిగా రూ.20,000 అందజేశారు. ఈ సందర్భంగా ఈబీజీ గోవింద్ గౌడ్ మాట్లాడుతూ.. యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు. క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందించడమే కాకుండా, క్రమశిక్షణ, పట్టుదల, ఐక్యత వంటి సుగుణాలను అలవర్చుతాయని పేర్కొన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎర్రిస్వామి, సురేష్,కన్నయ్య, క్రీడాకారులతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

దేవరగట్టు బన్నీ ఉత్సవ ఏర్పాట్లపై నేడు జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశం

ఉదయం 10 గంటలకు దేవరగట్టు ఆలయ ప్రాంగణంలో సమావేశం

హొళగుంద, అక్టోబర్ 13, ప్రజా జ్యోతి న్యూస్ - దేవరగట్టు శ్రీ మాళ మల్లేశ్వర స్వామి బన్నీ ఉత్సవం నిర్వహణకు సంబంధించి ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నేడు (బుధవారం) ఉదయం 10 గంటలకు దేవరగట్టు ఆలయ ప్రాంగణంలో సమన్వయ సమావేశం నిర్వహించనున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సమావేశానికి హొళగుంద, ఆలూరు, హాలహర్వి మండలాలకు చెందిన అన్ని శాఖల మండల స్థాయి అధికారులు ఉదయం 9.30 గంటలకే హాజరు కావాలని హొళగుంద తహసీల్దార్ సూచించారు. ఈ నెల 7న జిల్లా కలెక్టర్ నిర్వహించిన సమావేశంలో ఆయా శాఖలకు అప్పగించిన పనుల పురోగతి, పూర్తయిన పనుల వివరాలు, సంబంధిత సమాచారంతో అధికారులు హాజరు కావాలని ఆదేశించారు.

వసుధ ఫౌండేషన్ ద్వారా నరసమ్మకు 7000 రూపాయలు ఆర్థిక సహాయం అందించిన బి.నకేష్ రెడ్డి

కౌతాళం అక్టోబర్ 13 ప్రజాజ్యోతి బది నేహాల్ గ్రామంలో మాల పెద్ద నర సమ్మ కు గత కొన్ని నెలల క్రిందట అనారోగ్య సమస్య తో బాధపడుతున్న సమయంలో ఈ విషయం తెలుసు కున్న బదినేహాల్ గ్రామ పెద్దలు బి.నకేష్ రెడ్డి గారి ఆధ్వర్యంలో వసుధ ఫౌండేషన్ ద్వారా 7000/- రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈ సహాయం చేసినందుకుగాను ప్రత్యేకంగా వసుధ ఫౌండేషన్ కు అలాగే రెడ్డి గారికి మాల పెద్ద నరసమ్మ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివారెడ్డి యూత్ సభ్యులు పాల్గొన్నారు.

గొల్లప్రోలుకు ముంచుకొస్తున్న రాజకీయ తుఫాన్..!

జనసేనలో చైర్మన్ పీఠంపై ఉత్కంఠ.. 2014 నుంచి పార్టీతో ప్రస్థానం సాగిస్తున్న కదారి తమ్మయ్య నాయుడు పేరు తెరపైకి!

గొల్లప్రోలు (ప్రజా జ్యోతి) గొల్లప్రోలు మున్సిపల్ చైర్మన్ పీఠం చుట్టూ రాజకీయ సమీకరణాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కూటమి పార్టీల్లో అభ్యర్థుల ఎంపికపై చర్చలు సాగుతున్న వేళ, జనసేన పార్టీ సీనియర్ నాయకుడు, మాధురి విద్యాసంస్థల అధినేత కదారి తమ్మయ్య నాయుడు పేరు చైర్మన్ రేసులో ప్రముఖంగా వినిపిస్తోంది. 2014 నుంచి జనసేన పార్టీతో తన రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగిస్తూ, పార్టీ సిద్ధాంతాలు, అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాల పట్ల నిబద్ధతతో పనిచేస్తున్న నాయకుడిగా తమ్మయ్య నాయుడికి స్థానికంగా ప్రత్యేక గుర్తింపు ఉంది. రాజకీయ రంగంలో పార్టీతో అనుబంధం, విద్యారంగంలో ఆయనకున్న అనుభవం, ప్రజలతో కొనసాగిస్తున్న సంబంధాలు ఇప్పుడు ఆయన అభ్యర్థిత్వంపై చర్చకు ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి.

2014 నుంచి జనసేనతో అనుబంధం.. పార్టీ ప్రస్థానంలో ప్రత్యేక గుర్తింపు!

జనసేన పార్టీ రాజకీయ ప్రస్థానం ప్రారంభమైన తొలినాళ్ల నుంచే కదారి తమ్మయ్య నాయుడు పార్టీతో అనుబంధాన్ని కొనసాగిస్తున్న నాయకుడిగా గుర్తింపు పొందారు. 2014 నుంచి పార్టీ కార్యక్రమాలు, రాజకీయ పరిణామాలను దగ్గరగా గమనిస్తూ, జనసేన సిద్ధాంతాలు ప్రజల్లోకి వెళ్లాలనే లక్ష్యంతో పనిచేస్తూ వచ్చారని ఆయన అనుచరులు పేర్కొంటున్నారు. పార్టీ విస్తరణ, కార్యకర్తలతో సంబంధాలు, స్థానికంగా పార్టీ కార్యక్రమాల నిర్వహణ వంటి అంశాల్లో తనవంతు పాత్ర పోషిస్తూ రాజకీయ ప్రయాణాన్ని కొనసాగించారని చెబుతున్నారు. రాజకీయాల్లో పదవులు, హోదాల కంటే పార్టీతో ఉన్న అనుబంధం, నాయకత్వంపై విశ్వాసం, కార్యకర్తలతో సమన్వయం ముఖ్యమనే భావనతో ఆయన ముందుకు సాగుతున్నారని మద్దతుదారులు వివరిస్తున్నారు. పార్టీ ప్రస్థానంలో వివిధ దశలను దగ్గరగా చూసిన అనుభవం ఆయనకు ఉందని, స్థానిక రాజకీయ పరిస్థితులపై అవగాహన కలిగిన సీనియర్ నాయకుడిగా ఆయనను పరిగణిస్తున్నారని పేర్కొంటున్నారు.

పవన్ కళ్యాణ్‌తో సాన్నిహిత్యం.. రాజకీయ ప్రస్థానంలో కీలక అంశం!

జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌తో కదారి తమ్మయ్య నాయుడికి ఉన్న సాన్నిహిత్యం గొల్లప్రోలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. పిఠాపురం నియోజకవర్గ పర్యటనల సందర్భంగా పవన్ కళ్యాణ్ తమ్మయ్య నాయుడు నివాసంలో బస చేసిన సందర్భాలను ఆయన అనుచరులు ప్రత్యేకంగా ప్రస్తావిస్తున్నారు. ఈ పరిచయం పార్టీ శ్రేణుల్లో తమ్మయ్య నాయుడికి ఉన్న గుర్తింపును తెలియజేస్తుందని వారు అభిప్రాయపడుతున్నారు. పవన్ కళ్యాణ్ రాజకీయ ఆశయాలు, జనసేన సిద్ధాంతాల పట్ల అభిమానంతో తన రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగించడం ఆయన ప్రయాణంలో ముఖ్యమైన అంశంగా మద్దతుదారులు పేర్కొంటున్నారు. అధినేతపై విశ్వాసం, పార్టీ పట్ల నిబద్ధత, స్థానిక నాయకులు, కార్యకర్తలతో సత్సంబంధాలు కొనసాగించడం ద్వారా రాజకీయంగా తనకంటూ ఒక స్థానాన్ని ఏర్పరచుకున్నారని చెబుతున్నారు.

విద్యారంగంలో మాధురి విద్యాసంస్థలతో సేవలు.. విద్యావేత్తగా ప్రత్యేక గుర్తింపు!

రాజకీయాలతో పాటు విద్యారంగంలోనూ కదారి తమ్మయ్య నాయుడు తనదైన ముద్ర వేస్తున్నారు. మాధురి విద్యాసంస్థల అధినేతగా విద్యా రంగానికి సంబంధించిన బాధ్యతలను నిర్వహిస్తూ, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ప్రయత్నాల్లో కొనసాగుతున్నారు. ఒకవైపు విద్యాసంస్థల నిర్వహణ, మరోవైపు రాజకీయ, సామాజిక కార్యక్రమాలతో అనుబంధం కొనసాగించడం ఆయన ప్రస్థానంలోని ముఖ్యమైన అంశాలుగా స్థానికులు పేర్కొంటున్నారు. విద్య అనేది సమాజ అభివృద్ధికి పునాది అనే భావనతో విద్యారంగంలో పనిచేస్తున్న ఆయనకు వివిధ వర్గాల ప్రజలతో పరిచయాలు ఉన్నాయని మద్దతుదారులు చెబుతున్నారు. విద్యాసంస్థల నిర్వహణ ద్వారా వచ్చిన అనుభవం, ప్రజల సమస్యలను అర్థం చేసుకునే దృక్పథం, సామాజిక సంబంధాలు ప్రజాజీవితంలోనూ ఉపయోగపడతాయని వారు అభిప్రాయపడుతున్నారు.

నాయకులు, కార్యకర్తలతో సమన్వయం.. అందరినీ కలుపుకొని ముందుకు సాగే శైలి!

కదారి తమ్మయ్య నాయుడు రాజకీయ ప్రస్థానంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సత్సంబంధాలు కొనసాగించడం, పరస్పర సమన్వయానికి ప్రాధాన్యమివ్వడం వంటి అంశాలను ఆయన అనుచరులు ప్రత్యేకంగా ప్రస్తావిస్తున్నారు. పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం, స్థానికంగా రాజకీయ పరిణామాలపై అవగాహనతో వ్యవహరించడం, వివిధ వర్గాలతో సంబంధాలు కొనసాగించడం ఆయన రాజకీయ శైలిలో భాగమని చెబుతున్నారు. గొల్లప్రోలు మున్సిపాలిటీ అభివృద్ధి, పారిశుధ్యం, తాగునీరు, డ్రైనేజీ, రహదారులు వంటి స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఈ నేపథ్యంలో విద్యారంగ అనుభవం, సుదీర్ఘ రాజకీయ అనుబంధం, స్థానికంగా ఉన్న పరిచయాలను తమ్మయ్య నాయుడు మద్దతుదారులు ప్రస్తావిస్తున్నారు.



చైర్మన్ పీఠంపై ఆశలు.. జనసేన అధిష్టానం నిర్ణయంపై ఉత్కంఠ!

గొల్లప్రోలు మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిత్వంపై చర్చ సాగుతున్న నేపథ్యంలో కదారి తమ్మయ్య నాయుడి పేరు ప్రస్తావనకు రావడం జనసేన శ్రేణుల్లో ఆసక్తిని పెంచుతోంది. 2014 నుంచి పార్టీతో కొనసాగుతున్న అనుబంధం, పవన్ కళ్యాణ్‌తో సాన్నిహిత్యం, విద్యారంగంలో ఆయనకున్న గుర్తింపు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని ఆయన మద్దతుదారులు కోరుతున్నట్లు తెలుస్తోంది. అయితే, మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి ఎంపికలో కూటమి పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు, స్థానిక రాజకీయ సమీకరణాలు, పార్టీ అధిష్టానం నిర్ణయం కీలకం కానున్నాయి. ఈ నేపథ్యంలో తమ్మయ్య నాయుడి అభ్యర్థిత్వంపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. పార్టీతో దశాబ్దకాలానికి పైగా కొనసాగుతున్న రాజకీయ అనుబంధం ఒకవైపు.. విద్యారంగంలో తనదైన ప్రస్థానం మరోవైపు.. ఈ రెండు అంశాలతో కదారి తమ్మయ్య నాయుడు పేరు గొల్లప్రోలు రాజకీయ చర్చల్లో ప్రాధాన్యం సంతరించుకుంది. జనసేన అధిష్టానం, కూటమి నాయకత్వం తీసుకునే నిర్ణయం ఎలా ఉండబోతోందన్నది ఇప్పుడు స్థానిక

బాపట్ల మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా దేవరాజు

ఎన్నికల నోటిఫికేషన్ అనంతరం 44 వార్డులకు కాంగ్రెస్ అభ్యర్థుల ప్రకటన

బాపట్ల అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) త్వరలో జరగనున్న బాపట్ల మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ తన రాజకీయ కార్యాచరణకు సిద్ధమవుతోంది. బాపట్ల మున్సిపల్ చైర్మన్ పదవికి దోనేపూడి దేవరాజును పోటీకి నిలపాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు గంటా అంజిబాబు నేతృత్వంలో నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గంటా అంజిబాబు మాట్లాడుతూ, ప్రస్తుత రాజకీయాల్లో కులాలు, మతాల పేరుతో ప్రజలను రెచ్చగొట్టే ధోరణులకు భిన్నంగా కాంగ్రెస్ పార్టీ ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం, మౌలిక సదుపాయాల కల్పన, బాపట్ల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన అనంతరం చైర్మన్ అభ్యర్థితో పాటు బాపట్ల మున్సిపాలిటీలోని 44 వార్డులకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఎంపిక చేసి బరిలో నిలుపుతామని గంటా అంజిబాబు వెల్లడించారు. ప్రజా సమస్యలపై అవగాహన కలిగి, ప్రజలకు అందుబాటులో ఉండే అభ్యర్థులను ఎంపిక చేస్తామని తెలిపారు. కులమతాలకు అతీతంగా ప్రజలందరినీ కలుపుకొని ముందుకు సాగుతూ, పట్టణ అభివృద్ధి కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి తాడికొండ వెంకటేశ్వరరావు, సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌చార్జి పి. సుధాకర్ బాబు, మైనారిటీ సెల్ నాయకులు తాజుద్దీన్, అమనుల్లా, చింతా బాబురావు, బక్కా రోశయ్య, శీలం సాగర్ బాబు, దోనేపూడి రవి తదితరులు పాల్గొన్నారు.

ఏఐ యుగంలో సైబర్ భద్రతపై విద్యార్థులకు అవగాహన

బాపట్ల అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) కృత్రిమ మేధస్సు వినియోగం పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని బాపట్ల ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.కె. నజీర్ సూచించారు. కళాశాల కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం రెండవ సంవత్సరం బీటెక్ విద్యార్థులకు ఏఐ యుగంలో సైబర్ సెక్యూరిటీ అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విభాగాధిపతి డాక్టర్ డి. కిషోర్ బాబు మాట్లాడుతూ డిజిటల్ సేవల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో వ్యక్తిగత సమాచారాన్ని కాపాడుకోవడం, సైబర్ ముప్పులను గుర్తించడం ప్రతి ఒక్కరికీ అవసరమన్నారు. విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడంతో పాటు సురక్షితమైన డిజిటల్ వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని ప్రిన్సిపాల్ సూచించారు. నేషనల్ ఇన్ఫర్మాటిక్స్ సెంటర్ (ఎన్ఐసీ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కేంద్రానికి చెందిన శాస్త్రవేత్తలు డాక్టర్ ఏ.బి. సాగర్, బాలయ్య ముఖ్య వక్తలుగా పాల్గొని సైబర్ నేరాలు, ఏఐ సాంకేతికత, నెట్‌వర్క్ భద్రత, డేటా పరిరక్షణ అంశాలపై వివరించారు. ఆన్‌లైన్ మోసాల బారిన పడకుండా ఉండేందుకు అనుమానాస్పద లింకులు, సందేశాలను తెరవకూడదని, వ్యక్తిగత వివరాలను అపరిచితులతో పంచుకోకూడదని సూచించారు. కార్యక్రమ సమన్వయకర్తలుగా కె. శివకుమార్, ఆర్. భవాని శంకర్ వ్యవహరించగా, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

వసుధ ఫౌండేషన్ కి ధన్యవాదాలు తెలిపిన మాల రామాంజనేయులు

:- వసుధ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం చేసిన బి. నకేష్ రెడ్డి

కౌతాళం,అక్టోబర్ 13 ప్రజా జ్యోతి గత రెండు రోజుల క్రితం బదినేహల్ గ్రామంలో ఉన్నటువంటి,మాల రామాంజనేయులుకు కొన్ని నెలల క్రితం చాతిలో పులిపిరి ఆపరేషన్ చేయించుకోవడం జరిగింది. దీనికి సంబంధించి బదినేహాల్ గ్రామ పెద్దలు బి. నకేష్ రెడ్డి గారి ఆధ్వర్యంలో హైదరాబాదులో ఉన్నటువంటి వసుధ ఫౌండేషన్ ద్వారా 10,000 /- రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఆర్థిక సహాయం చేసినందుకుగాను ప్రత్యేకంగా వసుధ ఫౌండేషన్ కు అలాగే రెడ్డి గారికి మాల రామాంజనేయులు మరియు వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఇలాంటి సేవా కార్యక్రమాలు ఇంకా ఎన్నో చేయాలని చెప్పి మనస్ఫూర్తిగా భగవంతుని వేడుకుంటున్నాను అని తెలపడం జరిగింది.

బేతంచర్ల పీఠం.. బీసీలకు రాజకీయ పట్టం!

వందేళ్ల తర్వాత దక్కిన అవకాశం.. చైర్మన్ కుర్చీపై నేతల గురి!
కూటమిలో టికెట్ కోసం 'నువ్వా--నేనా' పోరు!
వైఎస్సార్‌సీపీలోనూ ఆశావహుల హడావుడి!
31,800కు పైగా ఓట్లు.. గెలుపు గుర్రం ఎవరనే ఉత్కంఠ!

నంద్యాల జిల్లా బ్యూరో వి.మద్దిలేటిస్వామి అక్టోబర్,13(ప్రజా జ్యోతి) బేతంచర్ల మున్సిపల్ చైర్మన్ పీఠం ఇప్పుడు జిల్లా రాజకీయాల్లో ఆసక్తికర చర్చకు కేంద్రబిందువుగా మారింది. వందేళ్ల తర్వాత బీసీలకు చైర్మన్ పదవి దక్కే అవకాశం ఏర్పడటంతో రాజకీయ వర్గాల్లో కొత్త సమీకరణాలు తెరపైకి వస్తున్నాయి. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకునేందుకు ప్రధాన రాజకీయ పార్టీల్లోని బీసీ నేతలు తమ ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నట్లు చర్చ సాగుతోంది. పదవి తమకే దక్కుతుందన్న ఆశతో కొందరు.. అధిష్ఠానం ఆశీస్సులే తమను అందలం ఎక్కిస్తాయన్న నమ్మకంతో మరికొందరు.. ఇలా ఆశావహులంతా తమదైన వ్యూహాలతో ముందుకు సాగుతున్నట్లు తెలుస్తోంది. అయితే, చివరకు అదృష్టం ఎవరిని వరిస్తుంది? పార్టీ పెద్దల నిర్ణయం ఎవరికి అనుకూలంగా మారుతుంది? ప్రజల మద్దతుతో చైర్మన్ పీఠాన్ని అధిరోహించేదెవరు? అన్న ప్రశ్నలు పట్టణ రాజకీయాల్లో ఉత్కంఠ రేపుతున్నాయి.

కూటమిలో కుర్చీ కోసం కుస్తీ!

బేతంచర్ల మున్సిపల్ చైర్మన్ పదవిపై కూటమి పార్టీలకు చెందిన బీసీ నాయకులు గంపెడాశలు పెట్టుకున్నారు. పదవిని దక్కించుకునేందుకు తమ రాజకీయ పలుకుబడిని ఉపయోగించుకోవడంతోపాటు పార్టీ పెద్దల మద్దతు కూడగట్టే ప్రయత్నాల్లో కొందరు నేతలు నిమగ్నమైనట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఆశావహులు ఎక్కువగా ఉండటం, ప్రతి ఒక్కరూ తమకే అవకాశం దక్కుతుందన్న ధీమాతో ఉండటంతో కూటమిలో అభ్యర్థి ఎంపిక కీలకంగా మారనుంది. సామాజిక సమీకరణాలు, పార్టీకి చేసిన సేవలు, స్థానికంగా ఉన్న ప్రజాబలం, ఎన్నికల్లో గెలుపు అవకాశాలు.. వీటిలో దేనికి అధిష్ఠానం ప్రాధాన్యం ఇస్తుందన్నది ఆసక్తికరంగా మారింది. ఒకరికి టికెట్ కేటాయిస్తే మిగిలిన ఆశావహులు ఎలా స్పందిస్తారు? పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటారా? లేక తమ రాజకీయ భవిష్యత్తు కోసం ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తారా? అన్న చర్చలు కూడా తెరపైకి వస్తున్నాయి. మొత్తానికి కూటమి అభ్యర్థి ఎంపికే అక్కడి రాజకీయ వేడిని మరింత పెంచే అంశంగా కనిపిస్తోంది.

వైఎస్సార్‌సీపీలోనూ అదే ఉత్కంఠ!

కూటమిలోనే కాదు.. వైఎస్సార్‌సీపీలోనూ చైర్మన్ అభ్యర్థిత్వంపై ఆసక్తి నెలకొంది. బీసీ రిజర్వేషన్ నేపథ్యంలో తమకు అవకాశం దక్కుతుందని పలువురు నాయకులు ఆశలు పెట్టుకున్నట్లు తెలుస్తోంది. పార్టీలో ఎవరికి ప్రజాబలం ఉంది ఎవరిని అభ్యర్థిగా ప్రకటిస్తే రాజకీయంగా ప్రయోజనం చేకూరుతుంది? స్థానిక పరిస్థితులకు అనుగుణంగా అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుంది? అన్న అంశాలపై నాయకులు, కార్యకర్తల్లో చర్చ సాగుతోంది. టికెట్ ఆశిస్తున్న నాయకుల మధ్య పోటీ ఎలా ఉండబోతోంది? అభ్యర్థి ఎంపికలో సామాజిక సమీకరణాలకు ప్రాధాన్యం ఇస్తారా? పార్టీ పట్ల విధేయతతోపాటు ప్రజల్లో ఉన్న ఆదరణను కూడా పరిగణనలోకి తీసుకుంటారా? అన్నది వేచి చూడాలి. అధికారికంగా అభ్యర్థుల పేర్లు వెల్లడయ్యే వరకు ఈ ఉత్కంఠ కొనసాగే అవకాశముంది.

31,500కు పైగా ఓట్లు.. నిర్ణేతలు ప్రజలే!

బేతంచర్ల పట్టణంలో 31,800కు పైగా ఓట్లు ఉండటంతో మున్సిపల్ ఎన్నికలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. చైర్మన్ పదవి బీసీలకు కేటాయించబడటం రాజకీయ పార్టీలకు ఒక అవకాశమైతే.. ఆ అవకాశాన్ని విజయంగా మలుచుకోవడం అసలు సవాలుగా మారనుంది. టికెట్ సాధించడం నాయకులకు తొలి పరీక్ష అయితే, ఓటర్ల విశ్వాసాన్ని గెలుచుకోవడం అంతకంటే పెద్ద పరీక్ష. అభ్యర్థి వ్యక్తిగత ప్రతిష్ఠ, స్థానిక సమస్యలపై అవగాహన, ప్రజలతో సంబంధాలు, పార్టీ బలం, ఎన్నికల ప్రచార వ్యూహాలు వంటి అంశాలు ఫలితాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. కేవలం సామాజిక సమీకరణాలే విజయాన్ని నిర్ణయిస్తాయా? లేక ప్రజాదరణ ఉన్న అభ్యర్థికే ఓటర్లు పట్టం కడతారా? అన్నది ఎన్నికల వేళ తేలనుంది.

టికెట్ ఒక్కటే.. ఆశావహులు అనేకం!

ప్రధాన రాజకీయ పార్టీల్లో చైర్మన్ పదవిపై ఆశలు పెట్టుకున్న నాయకులు ఎక్కువగా ఉండటంతో అభ్యర్థుల ఎంపిక పార్టీలకు సవాలుగా మారే అవకాశం ఉంది. ఒకరికి టికెట్ దక్కితే మరొకరు నిరాశకు గురికావడం సహజం. అలాంటి పరిస్థితుల్లో అసంతృప్తులను బుజ్జగించడం, పార్టీ శ్రేణులను ఏకతాటిపైకి తీసుకురావడం అధిష్ఠానాలకు కీలకం కానుంది. టికెట్ దక్కని నాయకులు పార్టీ అభ్యర్థికి మద్దతుగా నిలుస్తారా? అసంతృప్తి ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపుతుందా? ప్రత్యర్థి పార్టీకి రాజకీయంగా లాభం చేకూరుతుందా? అన్న ప్రశ్నలు కూడా చర్చనీయాంశమవుతున్నాయి. అభ్యర్థుల ప్రకటన తర్వాతే ఆయా పార్టీల్లోని వాస్తవ పరిస్థితులపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

బీసీ రిజర్వేషన్.. పార్టీలకు ప్రతిష్ఠాత్మక పోరు!

చైర్మన్ పీఠం బీసీలకు కేటాయించడంతో ఈసారి ఎన్నికలు సామాజికంగా, రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. బీసీ నాయకత్వానికి అవకాశం కల్పించే క్రమంలో పార్టీలు ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటాయి? స్థానికంగా బలమైన నాయకుడిని ఎంపిక చేస్తాయా? రాజకీయంగా తమకు అనుకూలమైన సమీకరణాలను పరిగణనలోకి తీసుకుంటాయా? అన్నది ఆసక్తి రేపుతోంది. అయితే, రిజర్వేషన్ అనేది అభ్యర్థిత్వానికి మార్గం మాత్రమే. ప్రజల తీర్పును ప్రభావితం చేసేది అభ్యర్థి బలం, పార్టీ పనితీరు, స్థానిక సమస్యలు, ఓటర్ల అభిప్రాయాలు కూడా. అందువల్ల చైర్మన్ పీఠాన్ని దక్కించుకోవాలంటే పార్టీలకు సరైన అభ్యర్థిని ఎంపిక చేయడం అత్యంత కీలకం కానుంది.

అందరి చూపూ అధిష్ఠానాల నిర్ణయంపైనే!

బేతంచర్ల మున్సిపల్ చైర్మన్ పీఠం ఎవరిని వరిస్తుంది? కూటమి తరఫున బరిలోకి దిగే నాయకుడెవరు? వైఎస్సార్‌సీపీ ఎవరికి అవకాశం కల్పిస్తుంది? టికెట్ కోసం పోటీ పడుతున్న ఆశావహుల్లో చివరకు అదృష్టం ఎవరిని వరిస్తుంది? అన్న ప్రశ్నలకు సమాధానాలు తెలియాలంటే అభ్యర్థుల ఎంపికపై స్పష్టత రావాల్సిందే. వందేళ్ల తర్వాత బీసీలకు దక్కిన ఈ అవకాశాన్ని రాజకీయ పార్టీలు ఎలా వినియోగించుకుంటాయి? ఆశావహుల్లో ఎవరికి అధిష్ఠానం గ్రీన్‌సిగ్నల్ ఇస్తుంది? ప్రజలు ఎవరికి పట్టం కడతారు? బేతంచర్ల రాజకీయాల్లో ఇప్పుడు ఇదే హాట్‌టాపిక్. అభ్యర్థుల ఎంపిక నుంచి ఎన్నికల ఫలితాల వరకు చైర్మన్ పీఠం చుట్టూ ఉత్కంఠ కొనసాగడం ఖాయంగా కనిపిస్తోంది.

రానున్న ఎలక్షన్ లో ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్న పోలీస్ బృందం

కాకినాడ జిల్లా ప్రతిపాడు నియోజకవర్గం ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్ రానున్న ఎలక్షన్ సందర్భంగా శ్రీ కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ జి బిందు మాధవ్ ఐపీఎస్ గారి ఉత్తర్వుల మేరకు పెద్దాపురం సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ శ్రీ ఏ బి జి తిలక్ మరియు ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ బి సూర్య అప్పారావు మరియు అన్నవరం పోలీసు వారు శంకవరం మండలం లోని హైపర్ సెన్సిటివ్ గ్రామం అయిన మండపం గ్రామాన్ని సందర్శించి హైపర్ సెన్సిటివ్ పోలింగ్ స్టేషన్లను మరియు లొకేషన్స్ ను సందర్శించి అక్కడ ఎలక్షన్ ప్రశాంతంగా జరగడానికి మరియు ఎటువంటి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా ఎలక్షన్ సజావుగా జరిగే విధంగా తగు సూచనలు సంబంధిత సచివాలయం వారికి మరియు రెవెన్యూ వారికి పోలీసు వారికి తగు సూచనలు చేసినారు

బస్సు ఆగదు - ప్రయాణం సాగదు

:-మహిళలపై దురుసుగా ప్రవర్తిస్తున్న డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకోవాలి

కౌతాళం, అక్టోబర్ 13 ప్రజా జ్యోతి కౌతాళం మండలం కేంద్రంలోని బాపురం - ఆదోని ముఖ్య రస్తాలో భాగంగా హనుమాన్ నగర్ బస్టాప్ నందు బస్సు నిలుపకపోవడం పై కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు అలాగే హనుమాన్ నగర్ నేమింగ్ బోర్డు ఏర్పాటు చేయాలనీ కోరారు. హనుమాన్ నగర్ కాలనీ వాసులు వివరాలు మేరకు ఆర్టీసీ బస్సు డ్రైవర్ మరియు కండక్టర్లు హనుమాన్ నగర్ లోని స్టాప్ దగ్గర ఉచిత బస్సు సౌకర్యం (మహిళల స్కీమ్స్) వచ్చిన తర్వాత హనుమాన్ నగర్ కాలనీ వాసులు, మహిళలు నిలబడినప్పటికీ డ్రైవర్లు బస్సులు ఆపకుండా వెళ్తుండటంతో పాటు మహిళా ప్రయాణికులపై డ్రైవర్లు అసభ్య పదజాలంతో దూషించిన ఘటనలపై స్థానికులు ఆందోళనలు చేపట్టారు. అధికారులు వెంటనే బస్సు డ్రైవర్ మరియు కండక్టర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని లేని యెడల స్థానికులు రోడ్లపై బైఠాయించి ధర్నాలుకు దిగుతామని పేర్కొన్నారు.

విద్యార్థినికి రక్తదానం చేసిన పౌర సంబంధాల శాఖ రవి కిరణ్

బాపట్ల అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)అత్యవసర సమయంలో రక్తదానం చేసి ఓ విద్యార్థిని చికిత్సకు సహకరించారు బాపట్ల జిల్లా కలెక్టరేట్‌లోని సమాచార, పౌర సంబంధాల శాఖలో వీడియో గ్రాఫర్‌గా పనిచేస్తున్న చేవూరి రవి కిరణ్. రక్తం అవసరమని తెలిసిన వెంటనే స్పందించి, ఆసుపత్రికి చేరుకుని రక్తదానం చేశారు.బాపట్లకు చెందిన ఓ విద్యార్థిని అనారోగ్యంతో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, వైద్యులు అత్యవసరంగా రక్తం అవసరమని సూచించారు. ఈ విషయం వాట్సాప్ స్టేటస్ ద్వారా తెలుసుకున్న రవి కిరణ్ తక్షణమే స్పందించారు. బాధిత విద్యార్థినికి అండగా నిలవాలనే ఉద్దేశంతో ముందుకొచ్చి రక్తదానం చేశారు.ఆపదలో ఉన్నవారికి సకాలంలో సహాయం అందించడమే నిజమైన మానవత్వానికి నిదర్శనమని రవి కిరణ్ తన చర్యతో చాటిచెప్పారు. ఆయన చేసిన సేవను తోటి ఉద్యోగులు అభినందించారు. రక్తదానం పట్ల యువతలో అవగాహన పెరగాలని, అత్యవసర సమయాల్లో రక్తదాతలు ముందుకొచ్చి విలువైన ప్రాణాలను కాపాడేందుకు సహకరించాలని పలువురు ఆకాంక్షించారు.

టీడీపీ సోషల్ మీడియా పొందూరు మండల సోషల్ మీడియా అధ్యక్షుడిగా పుంద్రోతు బాలకృష్ణ

పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్ :టీడీపీ పొందూరు మండల సోషల్ మీడియా అధ్యక్షుడిగా కృష్ణాపురం గ్రామానికి చెందిన పుంద్రోతు బాలకృష్ణ నియమితులయ్యారు. వాలంటీర్‌గా, సోషల్ మీడియా కార్యకర్తగా, విద్యా కమిటీ చైర్మన్‌గా వివిధ బాధ్యతలు నిర్వహించిన తాను, ప్రస్తుతం టీడీపీ పొందూరు మండల సోషల్ మీడియా అధ్యక్షుడిగా నియమితులు కావడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, ఆమదాలవలస ఎమ్మెల్యే, రాష్ట్ర పీయూసీ చైర్మన్ కూన రవికుమార్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అలాగే పొందూరు మండల నాయకులకు, కూటమి నాయకులంద రికీ కృతజ్ఞతలు తెలియజేశారు.పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, సోషల్ మీడియా వేదికగా పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని పుంద్రోతు బాలకృష్ణ పేర్కొన్నారు.

బేతంచర్ల మున్సిపల్ పీఠంపై బీసీ నేతల గురి!

కూటమిలో , నువ్వా-నేనా.. వైఎస్సార్‌సీపీలోనూ ఆశావహుల పోటీ!

చైర్మన్ అభ్యర్థి ఎవరనే దానిపై పట్టణంలో ఆసక్తికర చర్చ.. అధిష్ఠాన నిర్ణయం కోసం నేతల ఎదురుచూపులు!

బేతంచర్ల:అక్టోబర్13,(ప్రజా జ్యోతి) బేతంచర్ల మున్సిపల్ చైర్మన్ పీఠం 100 సంవత్సరాల తర్వాత బీసీలకు కేటాయించడంతో పట్టణ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. చైర్మన్ పదవిని దక్కించుకునేందుకు ప్రధాన రాజకీయ పార్టీల్లోని బీసీ నాయకులు తమదైన శైలిలో ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. అయితే, చివరకు అధిష్ఠానం ఎవరికి అవకాశం కల్పిస్తుంది? ఎవరి రాజకీయ ఆశలు నెరవేరుతాయి? అన్నది ఇప్పుడు పట్టణంలో హాట్‌టాపిక్‌గా మారింది.

కూటమిలో పోటాపోటీ.. అధిష్ఠానం నిర్ణయమే కీలకం!

బేతంచర్ల మున్సిపల్ చైర్మన్ పదవిపై కూటమి పార్టీలకు చెందిన బీసీ నాయకులు గంపెడాశలు పెట్టుకున్నారు. పదవి తమకే దక్కుతుందనే ధీమాతో పలువురు నేతలు తమ ప్రయత్నాలు సాగిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే, ఆశావహుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో ఎవరికి అవకాశం దక్కుతుందన్నది ఆసక్తికరంగా మారింది. నాయకుల మధ్య పోటీ నువ్వా-నేనా అన్నట్టుగా ఉందనే చర్చ రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. చివరకు అధిష్ఠానం ఎవరిని ఎంపిక చేస్తుందోనన్న ఉత్కంఠ ఆశావహుల్లో నెలకొంది.

వైఎస్సార్‌సీపీలోనూ అదే పరిస్థితి!

మరోవైపు వైఎస్సార్‌సీపీలోనూ బీసీ నాయకులు చైర్మన్ అభ్యర్థిత్వంపై ఆశలు పెట్టుకున్నారు. పార్టీలో ఎవరికి అవకాశం కల్పిస్తారు? ఏ సామాజిక వర్గానికి చెందిన నాయకుడిని బరిలోకి దించుతారు? అన్న ప్రశ్నలు కార్యకర్తలు, నాయకుల్లో చర్చనీయాంశంగా మారాయి. తమకు అనుకూలమైన నిర్ణయం వస్తుందనే ఆశతో పలువురు నేతలు ఎదురుచూస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

31,500కు పైగా ఓట్లు.. గెలుపు ఎవరిది?

బేతంచర్ల పట్టణంలో 31,500కు పైగా ఓట్లు ఉండటంతో మున్సిపల్ ఎన్నికలపై రాజకీయ పార్టీల దృష్టి కేంద్రీకృతమైంది. ఓటర్లు ఎవరికి మద్దతుగా నిలుస్తారు? ఏ పార్టీ అభ్యర్థికి ప్రజాదరణ ఎక్కువగా ఉంటుంది? చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకునే దిశగా ఏ పార్టీ ముందంజలో నిలుస్తుంది? అన్న అంశాలు ఇప్పుడు పట్టణ ప్రజల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. చైర్మన్ అభ్యర్థిగా పార్టీ టికెట్ దక్కించుకోవడం ఒక ఎత్తయితే, ప్రజల మద్దతుతో విజయం సాధించడం మరో ఎత్తు. ఈ నేపథ్యంలో అభ్యర్థుల ఎంపికే ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపే కీలక అంశంగా మారే అవకాశముంది.

ఆశావహులు అనేకం.. అదృష్టం వరించేది ఎవరిని?

రెండు ప్రధాన రాజకీయ పార్టీల్లోనూ చైర్మన్ పదవిపై ఆశలు పెట్టుకున్న నాయకులు ఉండటంతో రాజకీయ సమీకరణాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. టికెట్ కోసం ప్రయత్నిస్తున్న నేతల్లో చివరకు ఎవరికి అదృష్టం కలిసివస్తుంది? అధిష్ఠానం ఎవరికి గ్రీన్‌సిగ్నల్ ఇస్తుంది? టికెట్ దక్కని ఆశావహులు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు? వంటి ప్రశ్నలు రాజకీయ చర్చలకు మరింత ఊపునిస్తున్నాయి.

బేతంచర్ల ప్రజల చూపు అటువైపే!

మున్సిపల్ చైర్మన్ పీఠం బీసీలకు కేటాయించడంతో రాజకీయ పార్టీల్లో ఆశలు పెరిగాయి. కానీ, ఆశావహులందరికీ అవకాశం కల్పించడం సాధ్యం కాని పరిస్థితుల్లో పార్టీ అధిష్ఠానాల నిర్ణయాలు కీలకం కానున్నాయి. సామాజిక సమీకరణాలు, రాజకీయ బలాబలాలు, ప్రజాదరణ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని అభ్యర్థులను ఎంపిక చేస్తారా? లేక అధిష్ఠానాలకు నమ్మకమైన నేతలకే ప్రాధాన్యం దక్కుతుందా? అన్నది వేచి చూడాలి.మొత్తానికి.. బేతంచర్ల మున్సిపల్ చైర్మన్ పీఠం ఎవరిని వరిస్తుంది? కూటమి నుంచి ఎవరు బరిలోకి దిగుతారు? వైఎస్సార్‌సీపీ ఎవరికి అవకాశం ఇస్తుంది? చివరకు ప్రజలు ఎవరికి పట్టం కడతారు? ఈ ప్రశ్నలకు సమాధానాలు దొరకాలంటే అభ్యర్థుల ఎంపికపై స్పష్టత వచ్చే వరకు వేచి చూడాల్సిందే. అప్పటివరకు బేతంచర్ల రాజకీయాల్లో చైర్మన్ పీఠం చుట్టూ చర్చలు, అంచనాలు కొనసాగడం ఖాయంగా కనిపిస్తోంది!

చెవుటూరు ఎన్టీఆర్ విగ్రహావిష్కరణకు విచ్చేసిన ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కు..... కార్యక్రమాన్ని విజయవంతం చేసిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు.....!!

జి.కొండూరు :(అక్టోబర్ 13,,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు): జి.కొండూరు మండల పరిధిలోని చెవుటూరు గ్రామంలో సోమవారం జరిగిన దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్ర ఆవిష్కరణకు విచ్చేసిన మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ కి అలాగే కార్యక్రమాన్ని ధూంధాముగా నిర్మించి విజయవంతం చేసిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు, గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేస్తున్నట్టు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొల్లపూడి వెంకటనారాయణ గ్రామ కార్యదర్శి రామిశెట్టి నారాయణ స్వామి మంగళవారం పత్రిక ముఖంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విగ్రహావిష్కరణ కార్యక్రమం అతి తక్కువ సమయం ఉన్నప్పటికీ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువనేత బూత్ కన్వీనర్ పత్తిపాటి ఆదాం, క్లస్టర్ యూనిట్ ఇంచార్జ్ చట్టు రవి, కోలా స్వామి, ఎర్రంశెట్టి పుల్లారావు, లింగాల చింతయ్య, గరిమెళ్ళ శ్రీనివాస రావు, ఉమ్మడి రవి, ఎస్.కే పుల్లయ్య ఎంతో కష్టపడి పని చేశారని విగ్రహావిష్కరణ కార్యక్రమం విజయవంతం చేశారని తెలిపారు. అలాగే ఎన్టీఆర్ విగ్రహ దాతలుగా గొల్లపూడి వెంకటనారాయణ అలాగే టిడిపి యువ నేత రామిశెట్టి నారాయణస్వామి ఈ ఇద్దరు ఆర్థిక సహకారంతో ఎన్టీఆర్ విగ్రహాన్ని చెవుటూరు లో విగ్రహావిష్కరింప చేయడం ఎంతో ఆనందంగా ఉందని గ్రామ టిడిపి నేతలు,గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు గొల్లపూడి వెంకటనారాయణ, టిడిపి యువ నేత రామిశెట్టి నారాయణస్వామి మాట్లాడుతూ... త్వరలో జరగనున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ గ్రామపంచాయతీలను జడ్పిటిసి లను కైవసం చేసుకోవడం కోసం ఐక్యతగా కృషి చేస్తామని తెలిపారు.

ప్రజల మనసు గెలిచిన నాయకుడు.. రామాంజనేయులు!

బేతంచెర్ల నగర పంచాయతీ చైర్మన్‌గా అవకాశం కల్పించాలంటున్న పట్టణ ప్రజలు

చిన్న వయసులోనే మాస్ ఇమేజ్.. ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న పూజారి అంజి అలియాస్ రామాంజనేయులు

బేతంచెర్ల:అక్టోబర్,13(ప్రజా జ్యోతి) ప్రజలతో మమేకమవుతూ, ఆప్యాయతతో పలకరిస్తూ, కష్టమని తన వద్దకు వచ్చిన వారికి అండగా నిలుస్తూ రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న నాయకుడు పూజారి అంజి అలియాస్ రామాంజనేయులు. బేతంచెర్ల పట్టణంలోని సంజీవ్ నగర్‌లో నివాసం ఉంటున్న ఆయన 10వ వార్డు కౌన్సిలర్‌గా విజయం సాధించి ప్రజాప్రతినిధిగా తన సేవలను అందిస్తున్నారు. చిన్న వయసులోనే ప్రజల్లో మంచి గుర్తింపు, అభిమానాన్ని సంపాదించుకోవడం ఆయన ప్రత్యేకతగా నిలుస్తోంది.

ప్రజలతో మమేకమే ఆయన ప్రత్యేకత!

రాజకీయాల్లో పదవుల కంటే ప్రజల అభిమానం ముఖ్యమని నమ్మే రామాంజనేయులు, పట్టణంలోని అన్ని వర్గాల ప్రజలతో సన్నిహిత సంబంధాలను కొనసాగిస్తున్నారు. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, 'మీకు నేనున్నాను' అనే భరోసా కల్పించడం ఆయనకు ప్రజల్లో ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టింది. ప్రజలు తమ సమస్యలను చెప్పుకునేందుకు అందుబాటులో ఉండటంతో పాటు, వీలైనంత త్వరగా వాటి పరిష్కారానికి కృషి చేయడం ఆయన రాజకీయ ప్రస్థానంలో కీలకంగా మారింది.

కోట్ల కుటుంబానికి నమ్మిన అనుచరుడిగా గుర్తింపు

తెలుగుదేశం పార్టీలో కోట్ల ఎమ్మెల్యే కుటుంబానికి నమ్మకమైన అనుచరుడిగా రామాంజనేయులుకు గుర్తింపు ఉంది. పార్టీ పెద్దల సూచనలు, సలహాలకు ప్రాధాన్యతనిస్తూ, క్రమశిక్షణతో పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ ముందుకు సాగుతున్నారని ఆయన అనుచరులు చెబుతున్నారు. పార్టీ సీనియర్ నాయకులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ, వారి ఆశీస్సులతో రాజకీయంగా మరింత ఎదిగేందుకు కృషి చేస్తున్నారు.

చైర్మన్ పదవికి సరైన ఎంపిక అవుతారా?

బేతంచెర్ల నగర పంచాయతీ చైర్మన్ పదవికి రామాంజనేయులు వంటి ప్రజలతో మమేకమయ్యే నాయకుడికి అవకాశం కల్పిస్తే బాగుంటుందనే అభిప్రాయాలు పట్టణంలోని పలువురి నుంచి వ్యక్తమవుతున్నాయి. ప్రజల సమస్యలను అర్థం చేసుకోవడం, అన్ని వర్గాలతో కలిసిమెలిసి ఉండటం, అందరినీ సమానంగా గౌరవించడం వంటి లక్షణాలు ఆయనకు అనుకూలంగా నిలుస్తాయని ఆయన అభిమానులు భావిస్తున్నారు.చిన్న వయసులోనే ప్రజల్లో మంచి పేరు సంపాదించుకున్న రామాంజనేయులుకు ఉన్న ప్రజాదరణ, పార్టీ పట్ల విధేయత, సీనియర్ నాయకులతో సత్సంబంధాలు ఆయన రాజకీయ భవిష్యత్తుకు బలంగా నిలుస్తాయని అనుచరులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ప్రజాసేవకు పెద్దపీట వేస్తే మరింత అభివృద్ధి!

నగర పంచాయతీ అభివృద్ధితో పాటు ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిచ్చే నాయకత్వం అవసరమని పట్టణ ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి అవసరాలను గుర్తించి, అన్ని వర్గాలను కలుపుకొని ముందుకు సాగే నాయకులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో పూజారి అంజి అలియాస్ రామాంజనేయులుకు బేతంచెర్ల నగర పంచాయతీ చైర్మన్‌గా అవకాశం కల్పిస్తే ప్రజలకు మరింత చేరువైన పాలన అందించే అవకాశం ఉంటుందని ఆయన అభిమానులు, అనుచరులు ఆశిస్తున్నారు. పార్టీ అధిష్ఠానం ఆయన సేవలను, ప్రజల్లో ఉన్న గుర్తింపును పరిగణనలోకి తీసుకోవాలని వారు కోరుతున్నారు.ప్రజలతో మమేకమయ్యే మనస్తత్వం.. పార్టీ పట్ల విధేయత.. సేవ చేయాలనే తపన.. ఈ లక్షణాలే రామాంజనేయులు రాజకీయ ప్రస్థానానికి బలమని ఆయన అభిమానులు పేర్కొంటున్నారు. బేతంచెర్ల నగర పంచాయతీ చైర్మన్ పదవికి ఆయనకు అవకాశం దక్కుతుందా? అన్నది రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చగా మారుతోంది.

జీవో 98 అమలు చేసే వరకు నిరవధిక నిరాహార దీక్షలు కొనసాగిస్తాం

ప్రాణాలైనా అర్పిస్తాం.. శ్రీశైలం ముంపు బాధిత నిరుద్యోగులకు ఉద్యోగాలు సాధిస్తాం

200 రోజులు దాటిన దీక్షలు.. నిరుద్యోగులకు ప్రజా సంఘాల సంపూర్ణ మద్దతు

జంతర్ మంతర్ వద్ద దీక్షలకు సిద్ధం.. ప్రజా సంఘాల నేతల హెచ్చరిక

ప్రజా జ్యోతి నందికొట్కూరు శ్రీశైలం ప్రాజెక్టు నీటి ముంపు బాధిత కుటుంబాల్లోని నిరుద్యోగులకు జీవో 98 ప్రకారం ఉద్యోగాలు కల్పించే వరకు తమ పోరాటాన్ని ఆపేది లేదని శ్రీశైలం నీటి ముంపు నిరుద్యోగ సంఘర్షణ సమితి అధ్యక్షుడు జయన్న స్పష్టం చేశారు. అవసరమైతే ప్రాణాలైనా అర్పించి, ప్రతి బాధిత కుటుంబానికి ఒక ఉద్యోగం సాధిస్తామని ప్రకటించారు. జీవో 98 అమలు చేయాలని కోరుతూ చేపట్టిన నిరవధిక నిరాహార దీక్షలు 201వ రోజుకు చేరుకున్న సందర్భంగా నందికొట్కూరులోని దీక్షా శిబిరంలో ఆయన మాట్లాడారు.ఎండనక, వాననక, దుమ్ము ధూళిని లెక్కచేయకుండా రహదారి పక్కన నిరుద్యోగులు దీక్షలు చేస్తున్నా కూటమి ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమన్నారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ తదితరులు జీవో 98 ప్రకారం ఇంటికొక ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. అయితే రెండున్నరేళ్లు కావస్తున్నా ఆ హామీ అమలుకు నోచుకోకపోవడం బాధాకరమన్నారు. జీవో

అమలయ్యే వరకు తమ నిరాహార దీక్షలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.

40 ఏళ్లుగా ఎదురుచూపులు

సంఘం గౌరవ అధ్యక్షుడు గుంపుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శ్రీశైలం ప్రాజెక్టు నీటి ముంపు నిర్వాసిత కుటుంబాల్లోని చదువుకున్న నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించేందుకు 1986 ఏప్రిల్ 15న జీవో 98 జారీ చేశారని తెలిపారు. దాదాపు 40 ఏళ్లుగా ఆ జీవో అమలు కోసం అనేక నిరసనలు, ఆందోళనలు చేపట్టినా పూర్తిస్థాయిలో న్యాయం జరగలేదన్నారు.

సి ఎస్ ఆర్ నిధులతో విభిన్న ప్రతిభావంతులకు ఉపకరణాలు ఇస్తున్నాము

కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు

శ్రీనివాస వర్మ. పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. అక్టోబర్ 13. విభిన్న ప్రతిభావంతులను ఆదుకోవటం సేవ చేయటం పవిత్రమైన కార్యక్రమంగా భావించి సిఎస్ఆర్ నిధులతో ఒక కోటి పది లక్షల విలువైన 530 ఉపకరణాలను 365 మందికి అందజేస్తున్నామని కేంద్ర భారీ పరిశ్రమలు ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ తెలిపారు. పాలకొల్లు మార్కెట్ యార్డ్ వద్ద మంగళవారం జరిగిన విభిన్న ప్రతిభావంతులకు ఉచిత సహాయ పరికరాల పంపిణీ కార్యక్రమంలో కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ పాల్గొని మాట్లాడుతూ పాలకొల్లు అసెంబ్లీ నియోజకవర్గం స్థాయిలో ఈ ఉపకరణాలు ఇవ్వటానికి ఒక కోటి పది లక్షల రూపాయలు అవసరమయ్యాయన్నారు. జిల్లాలో విభిన్న ప్రతిభావంతులు అందరికీ ఇవ్వాలంటే 8 కోట్ల వరకు అవుతుందని ఆ దిశగా ఆలోచిస్తున్నామన్నారు . మంత్రి నిమ్మల రామానాయుడు ఏ పని తలపెట్టినా ఎంతో బాధ్యతగా విజయవంతం గా చేస్తారన్నారు. జిల్లాలో ని హైస్కూల్స్ లోని 10వ తరగతి విద్యార్థులకు 10,000 సైకిళ్ళు పంపిణీ చేయాలన్న ఆలోచన చేస్తున్నానన్నారు. కేంద్రంలో ఏ ప్రభుత్వం ఉంటే అదే ప్రభుత్వం రాష్ట్రంలో ఉంటే అభివృద్ధి డబుల్ ఇంజన్లా పనిచేస్తుందన్నారు. రానున్న 2029 2034 ఎన్నికలలోను కూటమి పార్టీలు కలిసే వెళ్తాయని కేంద్ర మంత్రి పేర్కొన్నారు రాష్ట్రంలో గత వైసిపి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం పేరుతో లక్షల కోట్లు తెచ్చి దిగమింగిందని లెక్కలు చెప్పలేదని నిధులు దుర్వినియోగం చేశారని అన్నారు. అహంకారపురిత రాజకీయాలు చేయడంతో వారిని 11 సీట్లకే పరిమితం

చేశారని స్థానిక ఎన్నికలలో పోటీ చేయడానికి వారికి అభ్యర్థులు లేరని ఆయన అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను అమలుపరచడం జరిగిందన్నారు. విశాఖ ఉక్కు 11,500 కోట్లు ప్యాకేజీ తెచ్చి ఇచ్చామని కడపలో స్టీల్ ప్లాంటుకు శంకుస్థాపన చేశామన్నారు రాబోయే రోజుల్లో ఉక్కు ఎగుమతులలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా ఉంటుందన్నారు. ఎంతో చక్కగా పనిచేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలు మళ్ళీ అవకాశం ఇవ్వాలని ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులకు అవసరమైన ఉపకరణాలను ఇవ్వాలని కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఇస్తున్నారన్నారు. జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడంలో ఆయన ముందుంటున్నార న్నారు. మంత్రి రామానాయుడు నిరంతరం ప్రజలలోనే ఉంటూ అభివృద్ధి సంక్షేమం కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేస్తూ నియోజకవర్గాన్ని ముందుకు నడిపిస్తున్నారన్నారు ఆర్డీఓ దాసి రాజు ఎ ఏం సి ఛైర్మన్ కోడి విజయభాస్కర్ మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ జి సూర్యనారాయణ రాజు రాజు టిడిపి నియోజకవర్గ నాయకులు కె రోజా రమణి కె గౌరు నాయుడు

జివి పెచ్చెట్టి బాబు జనసేన నాయకులు బోనం వెంకట నరసయ్య తులా రామలింగేశ్వరరావు, రియా బీజేపీ నాయకులు ఉన్నమట్ల కబర్ది యర్రంశెట్టి పద్మారావు కొల్లి కొండ వరప్రసాద్ టిడిపి నాయకులు మామిడిశెట్టి శ్రీనివాసరావు పాముల రజిని కుమార్ శీలం శ్రీనివాస్ టిడిపి సమన్వయ కమిటీ సభ్యులు జనసేన నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

గత పాలకుల నిర్లక్ష్యానికి సాక్ష్యం ఈ కల్వర్టు.. ఎమ్మెల్యే అమిలినేని

రూ.75 లక్షలతో సీసీ రోడ్డు,కల్వర్టు,నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే సురేంద్రబాబు

కంబదూరు అక్టోబర్:13(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్, కంబదూరు: గత వైసిపి ప్రభుత్వం లో తెగిపోయిన కల్వర్టుల పునర్నిర్మాణాన్ని పట్టించుకోకపోవడంతో గ్రామీణ ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అన్నారు. ప్రజల ఇబ్బందులను గుర్తించి జల్లిపల్లి నుంచి మేళ్లకుంట వరకు రూ.75 లక్షలతో సీసీ రోడ్డు, కల్వర్టు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు.అనంతపురం జిల్లా కంబదూరు మండలం జల్లిపల్లి గ్రామం నుంచి మేళ్లకుంట వరకు వీబీ జీ రామ్ జీ పథకం కింద చేపట్టనున్న రహదారి, కల్వర్టు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు స్థానిక నాయకులతో కలిసి భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈ మార్గంలోని కల్వర్టు దెబ్బతినడంతో పది గ్రామాలకు చెందిన ప్రజలు రాకపోకల విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు కోరడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, దృష్టికి తీసుకెళ్లిన వెంటనే రూ.75 లక్షల నిధులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో గ్రామీణ రహదారులు, వర్షాలకు దెబ్బతిన్న కల్వర్టుల నిర్మాణంపై నిర్లక్ష్యం వహించారని ఎమ్మెల్యే విమర్శించారు. కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో రహదారి సౌకర్యాల మెరుగుదలకు చర్యలు తీసుకుంటోందని, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రాధాన్యమిస్తున్నామని చెప్పారు. ఈ రహదారి, కల్వర్టు నిర్మాణం పూర్తయితే పరిసర గ్రామాల ప్రజలకు రాకపోకలు సులభతరం కానున్నాయి అన్నారు.

నందికొట్కూరులో వైభవంగా వాసవి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

గాయత్రీ దేవి అలంకారంలో దర్శనమిచ్చిన వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు

వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అమ్మవారి దర్శనం, అన్నప్రసాద వితరణ

ప్రజా జ్యోతి నందికొట్కూరు నందికొట్కూరు పట్టణంలోని శ్రీ చక్ర సహిత వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మూడవ రోజు వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు గాయత్రీ దేవి అలంకారంలో, ఉత్సవమూర్తి అన్నపూర్ణాదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు.ఉదయం 4.30 గంటలకు సుప్రభాత సేవతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అనంతరం పంచామృతాలు, పంచద్రవ్యాలతో శ్రీ సూక్త విధానం ప్రకారం వేద బ్రాహ్మణులచే అమ్మవారికి విశేష అభిషేకం నిర్వహించారు. ఉదయం 8 గంటలకు విశేష పూజలు, కలశ పూజలు, సాధారణ పూజలు నిర్వహించి మహా మంగళహారతి సమర్పించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. మధ్యాహ్నం 1 గంటకు అన్నప్రసాద వితరణ చేపట్టారు.

వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అమ్మవారి దర్శనం

సేవా కార్యక్రమాల్లో భాగంగా నందికొట్కూరు పట్టణంలోని పగిడ్యాల రోడ్డులో ఉన్న శ్రీ శ్రీ కాళీ ప్రసాద ఆశ్రిత వృద్ధుల ఆశ్రమంలోని వృద్ధులకు వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దర్శనం కల్పించారు. వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాదాన్ని సమర్పించారు. వృద్ధుల పట్ల ఆప్యాయతను చాటుతూ చేపట్టిన ఈ కార్యక్రమం పలువురి ప్రశంసలు అందుకుంది.

మహిళలతో సాంస్కృతిక కార్యక్రమాలు

మంగళవారం సాయంత్రం అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించిన అనంతరం నందికొట్కూరు పట్టణ ఆర్యవైశ్య మహిళల ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రి 8.30 గంటలకు మహా మంగళహారతి సమర్పించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

అన్నపూర్ణా దేవిగా అమ్మవారి దర్శనం

పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :పొందూరు మండలం కిలారి పేట, గూనాం పేట గ్రామాల్లో శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా మూడవ రోజు అమ్మవారు అన్నపూర్ణ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పురోహితులు గన్నవరపు రాంబాబు వేదమంత్రోర్చనలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు ,కుంకుమార్చనలు చేశారు . మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని కుంకుమ పూజలు చేశారు దీంతో ఆ ప్రాంగణం అంతా ఓం శ్రీ మాత్రే నమః ,ఓం అన్నపూర్ణా దేవియే నమః అంటూ అమ్మవారి నామస్మరణతో మారుమ్రోగింది. ఆ ప్రాంగణం ఆధ్యాత్మికతతో వెల్లివిరిసింది.

స్థానిక ఎన్నికలు, రోడ్డు ప్రమాదాలు,డ్రగ్స్, సైబర్ నేరాలపై మూలస్థానం గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన సమావేశం.

ఆలమూరు అక్టోబర్ 13(ప్రజాజ్యోతి):డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, ఐపీఎస్ వారి ఉత్తర్వుల మేరకు, కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీమోహన్ ఆదేశాల ప్రకారం ఆలమూరు మండలం మూలస్థానం గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రావులపాలెం రూరల్ సీఐ సిహెచ్ విద్యాసాగర్ తో కలిసి ఆలమూరు ఎస్సై జి నరేష్ ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.రాబోయే స్థానిక ఎన్నికల నేపథ్యంలో ప్రజలు శాంతియుత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియలో పాల్గొనాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని వివరించారు.అలాగే డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలు, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం, సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాల్సిన విధానం గురించి ప్రజలకు తెలియజేశారు. మహిళలపై జరిగే నేరాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, మహిళల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రజలు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని, నేరాల నివారణలో పోలీసులకు సహకరించాలని అధికారులు కోరారు. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని వివరించారు.ఈ కార్యక్రమంలో పోలీసులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎన్నికలే లక్ష్యంగా కూటమి శ్రేణులకు ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి దిశానిర్దేశం

బేతంచర్లలో పట్టణ, మండల కూటమి నాయకులు, కార్యకర్తలతో కీలక సమావేశం

ఐకమత్యంతో పనిచేయాలి.. ప్రజలకు చేరువ కావాలి.. ఎన్నికలకు సమష్టిగా సిద్ధం కావాలి ఎమ్మెల్యే కోట్ల

బేతంచర్ల:అక్టోబర్,13(ప్రజా జ్యోతి) రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కూటమి నాయకులు, కార్యకర్తలు ఇప్పటి నుంచే సమన్వయంతో పనిచేస్తూ ఎన్నికలకు సిద్ధం కావాలని డోన్ ఎమ్మెల్యే గౌరవ శ్రీ కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి గారు పిలుపునిచ్చారు. బేతంచర్ల పట్టణంలోని జీఎస్ఆర్ కళ్యాణ మండపంలో ఈరోజు పట్టణ, మండల కూటమి నాయకులు, కార్యకర్తలతో ఆయన కీలక సమావేశం నిర్వహించి, రాబోయే ఎన్నికల్లో అనుసరించాల్సిన కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు.

కూటమి నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే దిశానిర్దేశం

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి గారు మాట్లాడుతూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి నాయకులు, కార్యకర్తలందరూ సమష్టిగా కృషి చేయాలని సూచించారు. పట్టణ, మండల స్థాయిలో నాయకుల మధ్య సమన్వయం పెంపొందించుకుంటూ, క్షేత్రస్థాయిలో ప్రజలకు మరింత చేరువ కావాలని తెలిపారు. ప్రతి గ్రామం, ప్రతి వార్డులో ప్రజలతో మమేకమవుతూ, వారి సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ప్రతి గ్రామం.. ప్రతి వార్డుపై ప్రత్యేక దృష్టి సారించాలి

ప్రజలతో నిరంతరం సంబంధాలు కొనసాగిస్తూ, వారి అవసరాలను గుర్తించి, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వాన్ని అందించాలని ఎమ్మెల్యే గారు సూచించారు. కూటమి లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, గ్రామాలు, వార్డుల స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతాయుతంగా పనిచేయాలని పేర్కొన్నారు. రాబోయే నగర పంచాయతీ, గ్రామ పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని, ఎన్నికల సన్నద్ధతలో ఎలాంటి అలసత్వం లేకుండా సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.

ఐకమత్యమే బలం.. సమష్టి కృషే లక్ష్యం

కూటమి నాయకులు, కార్యకర్తలందరూ ఐకమత్యంతో ముందుకు సాగడం ఎంతో ముఖ్యమని ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి గారు పేర్కొన్నారు. పరస్పర సహకారంతో పనిచేస్తూ, ప్రజల విశ్వాసాన్ని పొందేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకం కావాలని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలకు పక్కా ప్రణాళిక రూపొందించుకుని, పట్టణం నుంచి గ్రామ స్థాయి వరకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే గారు పిలుపునిచ్చారు. ఎన్నికల సన్నద్ధతలో అందరి భాగస్వామ్యం కీలకమని, సమష్టి కృషితో ముందుకు సాగాలని సూచించారు.

కూటమి శ్రేణులకు ఎమ్మెల్యే పిలుపు

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పట్టణ, మండల కూటమి నాయకులు, కార్యకర్తలు ఒకే లక్ష్యంతో పనిచేయాలని ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి గారు స్పష్టం చేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ, క్షేత్రస్థాయిలో కూటమిని బలోపేతం చేసే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల కన్వీనర్ ఉన్నం ఎల్ల నాగయ్య, పట్టణ కార్యదర్శి బుగ్గన ప్రసన్న లక్ష్మి అడ్వకేట్స్ భాస్కర్ రెడ్డి కృష్ణవర్ధన్ రెడ్డి, పోలూరు రాఘవరెడ్డి భీమేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి జాకిరుల్లా బేగ్ నేనావత్ రవీంద్ర నాయక్ పదో వార్డ్ కౌన్సిలర్ రామాంజనేయులు ఆర్ఎస్ రంగాపురం టిడిపి నాయకులు వారాల రాముడు లొడ్డ రామమద్దయ్య బిజెపి జిల్లా కార్యదర్శి నాగమోహన్ రెడ్డి , బిజెపి కన్వీనర్ రమేష్ ,మరికుంట మాధవ్ చల్ల మద్దిలేటి, శ్రీ కంటి మధు మండల కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తపాలా మేళాను సద్వినియోగం చేసుకోండి

ప్రజా జ్యోతి నందికొట్కూరు తపాలా శాఖ అందిస్తున్న జీవిత బీమా, పొదుపు పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నంద్యాల జిల్లా పోస్టల్ సూపరింటెండెంట్ బి. అప్పలస్వామి కోరారు. నందికొట్కూరు బజార్ తపాలా కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను తనిఖీ చేసిన ఆయన, మూడు రోజులపాటు నిర్వహించే తపాలా మేళా ద్వారా ప్రజలకు పథకాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. తక్కువ ప్రీమియంతో జీవిత బీమా, బాలికల భవిష్యత్తుకు సుకన్య సమృద్ధి పథకం ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ప్రైవేట్ సంస్థల్లో పెట్టుబడులు పెట్టి మోసపోవద్దని, తపాలా శాఖ పొదుపు పథకాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోస్టుమాస్టర్ డి. సాయికృష్ణ గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రత్తిపాడులో వైభవంగా కనకదుర్గమ్మ కుంకుమ పూజలు

--భక్తిశ్రద్ధలతో పూజలు..

--భవానీ భక్తులకు భిక్ష, మహిళలచే భజన కార్యక్రమం

కాకినాడ జిల్లా అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) ప్రత్తిపాడు తోట వీధిలో వెలసిన శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయం వద్ద దేవీ శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా కుంకుమ పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. కొమ్మోజు లోవరాజు, రవణమ్మ దంపతుల ఆధ్వర్యంలో మహిళలు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భవానీ భక్తులకు భిక్ష ఏర్పాటు చేయగా, మహిళలు నిర్వహించిన భజన కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. అమ్మవారి నామస్మరణతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో సుర్ల అప్పలనాయుడు దంపతులు, సూర్నీడి వీర గంగాధర్ ఆదిలక్ష్మి దంపతులు, చిట్టిమోజు శంకర్రావు దంపతులతో పాటు గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.

రావులపాలెంలో శ్రీ సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవా శిబిరం

రావులపాలెం, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి):పరిపూర్ణ మహావతార్ భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి దివ్యానుగ్రహంతో రావులపాలెంలోని శ్రీ సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో ప్రతి నెల రెండో మంగళవారం నిర్వహించే ఉచిత వైద్య సేవా శిబిరం ఈ నెల కూడా విజయవంతంగా జరిగింది. ఈ శిబిరంలో వివిధ విభాగాలకు చెందిన వైద్య నిపుణులు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

ఆయుర్వేద వైద్య సేవలు

ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు రాజమహేంద్రవరానికి చెందిన ఆయుర్వేద వైద్య నిపుణులు డాక్టర్ పి. హరీష్, ఎం.డి. ఆధ్వర్యంలో 45 మందికి ఉచితంగా ఆయుర్వేద వైద్య సేవలు అందించారు.

స్త్రీల వ్యాధులకు ఉచిత పరీక్షలు

రావులపాలెంలోని గౌతమి హాస్పిటల్‌కు చెందిన డాక్టర్ ఎం. గ్రీష్మ, ఎం.బి.బి.ఎస్., ఎం.ఎస్. (గైనకాలజీ) స్త్రీల వ్యాధులకు సంబంధించి ఏడుగురికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సేవలు అందించారు.

నరాలు, మెదడు సంబంధిత వ్యాధులకు చికిత్స

మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రావులపాలెంలోని గౌతమి హాస్పిటల్‌లో డాక్టర్ రవికిరణ్ పడాల, ఎం.బి.బి.ఎస్., ఎం.డి., డి.ఎం. నరాలు, మెదడుకు సంబంధించిన వ్యాధులతో బాధపడుతున్న 27 మందికి ఉచితంగా వైద్య సేవలు అందించారు.

సేవాదళ్ సభ్యుల సమన్వయం

ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న వైద్యులు రోగులను పరీక్షించి, ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. శిబిరం విజయవంతంగా నిర్వహించేందుకు శ్రీ సత్యసాయి సేవా సంస్థల పురుష సేవాదళ్, మహిళా సేవాదళ్ సభ్యులు పాల్గొని సేవా కార్యక్రమాలను సమన్వయం చేశారు. పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తూ శ్రీ సత్యసాయి సేవా సంస్థలు చేపడుతున్న సేవా కార్యక్రమాలను పలువురు అభినందించారు.

పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో రామాపురం పరిధిలో పోలీసుల విస్తృత తనిఖీలు

రామాపురం అక్టోబర్ 13 ప్రజా జ్యోతి రాబోయే పట్టణ, స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ ఆదేశాల మేరకు, రాయచోటి డీఎస్పీ ఎం.ఆర్. కృష్ణమోహన్ పర్యవేక్షణలో మంగళవారం రామాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. రాబోయే పట్టణ స్థానిక సంస్థలు ఎన్నికల దృష్ట్యా సమస్యాత్మక ప్రాంతాలుగా గుర్తించిన బీసీ కాలనీ, నల్లగుట్టపల్లె, చిట్లూరు హరిజనవాడలో పోలీసులు ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్‌లో భాగంగా ఇళు దుకాణాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి, సరైన పత్రాలు లేని 10 వాహనాలను సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లె సీఐ హెచ్. కృష్ణంరాజు, రామాపురం ఎస్ఐ కె.బి. శివకుమార్, లక్కిరెడ్డిపల్లె ఎస్ఐ జి. శోభ, గాలివీడు ఎస్ఐ జె. నరసింహారెడ్డితో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఎన్నికల సమయంలో అవాంఛనీయ సంఘటనలకు పాల్పడవద్దని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించవద్దని పోలీసులు స్థానికులకు సూచించారు. ఎన్నికల నిబంధనలపై అవగాహన కల్పిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రజలు సహకరించాలని కోరారు.

ఢిల్లీలో కాంగ్రెస్ నేతలపై లాఠీఛార్జిను ఖండించిన పన్యాల జైపాల్ రెడ్డి

ఎల్బీనగర్ : ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై పోలీసులు లాఠీఛార్జి చేయడాన్ని గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్యాల జైపాల్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డికి గాయాలు కావడం బాధాకరమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలియజేస్తున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలపై లాఠీఛార్జి చేయడం ఆందోళనకరమని అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని పన్యాల జైపాల్ రెడ్డి డిమాండ్ చేశారు.

రాజకీయాల కన్నా ప్రజా సంతృప్తి కీలకం

హైదరాబాద్ : తెలంగాణ రాజకీయ తెరపై ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి వేస్తున్న ఎత్తులు, పైఎత్తులు ప్రత్యర్థులకు నిద్రలేకుండా చేస్తున్నాయి. రాజకీయ వ్యూహాల్లోనూ, మైండ్ గేమ్‌లోనూ తనదైన దూకుడు ప్రదర్శిస్తున్న రేవంత్.. పాలన విషయానికి వచ్చేసరికి మాత్రం అదే స్థాయిలో సక్సెస్ కాలేకపోతున్నారనే విమర్శలు క్షేత్రస్థాయి నుంచి గట్టిగా వినపడుతున్నాయి. ప్రభుత్వ మార్పుతో సరికొత్త సంచలనాలు వస్తాయని ఆశించిన సామాన్య ప్రజలు.. కనీసం గతంలో అందిన సంక్షేమ పథకాలైనా సక్రమంగా అందుతాయా లేదా అనే సందేహంలో పడిపోయారు. గత బీఆర్ఎస్ హయాంలో అమలులో ఉండి, ప్రజల దైనందిన జీవితంలో భాగమైన కొన్ని పథకాలు రేవంత్ రెడ్డి పాలనలో మందగించడం, అసలు అమలు కాకపోవడం ప్రధాన విమర్శలకు దారితీస్తోంది. కొత్తగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలు అమల్లో సాంకేతిక, ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్న సమయంలో, పాత పథకాల పంపిణీలో సైతం ఆలస్యం జరగడం ప్రజల్లో అసంతృప్తిని పెంచుతోంది. ముఖ్యంగా రైతు సంక్షేమం విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర విమర్శలు ఎదుర్కొంటోంది.

ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన ఎన్నికల సమన్వయ కమిటీ సమావేశం

సమన్వయకర్తలు, నిర్వాహక్ దళ్ బృందం సభ్యులకు ఘన సన్మానం

జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి బాబి ఆధ్వర్యంలో కార్యక్రమం..

కాకినాడ జిల్లా అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) శంఖవరం మండలం కత్తిపూడి గ్రామంలోని జేడీ ఫంక్షన్ హాల్‌లో ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన పార్టీ ఎన్నికల సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, ప్రత్తిపాడు నియోజకవర్గ సమన్వయకర్త మేడిశెట్టి సూర్య కిరణ్ (బాబి) ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి ఎన్నికల సమన్వయకర్త, మాజీ శాసనసభ్యులు వరుపుల సుబ్బారావు, మరో ఎన్నికల సమన్వయకర్త గొర్లె నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అలాగే కాకినాడ పార్లమెంట్ నిర్వాహక్ దళ్ సభ్యులు కరణం సుబ్రహ్మణ్యం, గాబు సుభాష్, గంగిరెడ్ల మణికంఠ, గల్లా నాని తదితరులు పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్తలను, ఎన్నికల నిర్వాహక్ దళ్ సభ్యులను, సహాయక బృందం సభ్యులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన నాయకులు, కార్యకర్తలు, కమిటీ సభ్యులందరికీ ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త మేడిశెట్టి సూర్య కిరణ్ (బాబి) హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

ఎఫ్ఎఫ్ఎస్ యాప్ ద్వారానే రువుల విక్రయాలు

(ప్రజాజ్యోతి న్యూస్) ప్యాపిలి: అక్టోబర్ 13 ప్యాపిలి ఎంపీడీఓ ఆఫీస్ నందు ఏడీఏ సాయిల్ కన్సర్వేషన్ పి. సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఎరువుల విక్రయాలపై శిక్షణ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫ్రేమ్ వర్క్ ఫర్ డిజిటల్ సేల్ (ఫీఫీూ) డిజిటల్ విధానంలోనే ఎరువుల విక్రయాలు చేయాలని సూచించారు. రైతు సేవా కేంద్రం సిబ్బందికి మరియు ప్యాపిలి ఎరువుల దుకాణ డీలర్లకు ఫీఫీూ యాప్ పై శిక్షణ ఇచ్చారు. కొత్త యాప్‌లో రైతులు లాగిన్ అయ్యి ఎరువులను బుకింగ్ చేసుకునే విధానాన్ని వివరించారు. ఎరువుల పంపిణీలో పారదర్శకత పెంపు, అక్రమ నిల్వలు మరియు బ్లాక్ మార్కెట్ నివారణకు, రైతులకు ఎరువులు సులభతరంగా అందించేందుకు వీలు కలుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఏ. రాజేష్, వ్యవసాయ శాఖ సిబ్బంది మరియు ప్యాపిలి ఎరువు దుకాణం డీలర్లు పాల్గొన్నారు.

శంఖవరంలో రూ.2.02 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

ఎమ్మెల్యేకు కూటమి శ్రేణులతో కలిసి ఘన స్వాగతం పలికిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పర్వత సురేష్

శంఖవరం, అక్టోబర్ 13, (ప్రజాజ్యోతి న్యూస్) మండలంలో గల శంఖవరం గ్రామంలో రూ.2.02 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ శంకుస్థాపన చేశారు. ఇందులో భాగంగా డీఎంఎఫ్ నిధులు రూ.1.39 కోట్లతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులతో పాటు, మండల పరిషత్, పంచాయతీరాజ్ శాఖల ద్వారా రూ.63 లక్షలతో చేపట్టనున్న డ్రైనేజీ నిర్మాణ పనులకు స్థానిక నాయకులతో కలిసి ఆమె శ్రీకారం చుట్టారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభకు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, అన్నవరం దేవస్థానం పాలక మండలి సభ్యుడు పర్వత సురేష్ కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సవాళ్లతో ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. శంఖవరం మండలంలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, అన్నవరం దేవస్థానం పాలక మండలి సభ్యుడు పర్వత సురేష్ మాట్లాడుతూ, శంఖవరం మండల అభివృద్ధికి రూ.2.02 కోట్ల నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టడం హర్షణీయమన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. నూతన రహదారుల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదలతో ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. శంఖవరం మండల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కీర్తి వెంకట సుభాష్, మండల టీడీపీ అధ్యక్షుడు ఈగల దేవుళ్లు, నాయకులు బద్ది రామారావు, పోలం చిన్నా, గాబు కృష్ణమూర్తి, బొమ్మిడి సత్తిబాబు, ఓలేటి లక్ష్మీనారాయణ, ఈగల త్రిమూర్తులు, బొర్రా వాసు, పాకల ప్రసాద్, కంచిబోయిన శ్రీను, మరియు పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు టీడీపీ సన్నద్ధం

అభిచర్లలో పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశం

పార్టీ బలోపేతం, సమన్వయంపై విస్తృత చర్చ

కూనవరం: అక్టోబర్ 13. ప్రజా జ్యోతి స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని తెలుగుదేశం పార్టీ గ్రామస్థాయి కార్యకలాపాలను విస్తృతం చేసేందుకు నాయకులు సన్నద్ధమవుతున్నారు. ఇందులో భాగంగా కూనవరం మండలం అభిచర్ల గ్రామంలో టీడీపీ నాయకులు, సీనియర్ కార్యకర్తలు, గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు ఎడవల్లి భాస్కరరావు, ప్రధాన కార్యదర్శి పొడియం అప్పారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఎన్నికల కార్యాచరణ, పార్టీ బలోపేతం, నాయకులు--కార్యకర్తల మధ్య సమన్వయం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా గ్రామస్థాయిలో పార్టీ కార్యకలాపాలను విస్తృతం చేయడంతోపాటు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ పార్టీ కేడర్‌ను బలోపేతం చేయాలని చర్చించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకోవాలని, ప్రజలతో నిరంతరం మమేకమై పనిచేయాలని నాయకులు సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గ్రామస్థాయిలో అనుసరించాల్సిన కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో టీడీపీ మండల అధ్యక్షుడు ఎడవల్లి భాస్కరరావు, ప్రధాన కార్యదర్శి పొడియం అప్పారావు, యూనిట్ ఇన్‌చార్జి సోడే వీరభద్రం, క్లస్టర్ ఇన్‌చార్జి మోసం రాములు, మండల గిరిజన సంఘం నాయకుడు మడకం లక్ష్మణరావు, సమావేశ అధ్యక్షురాలు, మాజీ సర్పంచ్ కారం రాణి, సీనియర్ నాయకులు కారం రాముడు, పాలెం రాజులు, కన్నయ్య, భీమయ్య, బూత్ ఇన్‌చార్జి రవ్వ బుజ్జి, మహిళా సంఘ నాయకురాలు రవ్వ సీతమ్మతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

మహిళల భద్రతకు ప్రాధాన్యం.. గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం!

ఆపరేషన్ త్రిశూల్‌లో భాగంగా కన్నాయిగూడెంలో

చింతూరు ఎస్‌డీపీఓ పావని అవగాహన కార్యక్రమం

బాల్యవివాహాల నివారణ, రహదారి భద్రతపై ప్రజలకు దిశానిర్దేశం

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా పోలీసులకు సహకరించాలి

ఎటపాక, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి): మహిళల భద్రత, గంజాయి అక్రమ రవాణా నివారణ, రహదారి ప్రమాదాల నియంత్రణ, బాల్యవివాహాల నిర్మూలనతో పాటు గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా ప్రజలు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని చింతూరు సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ (ఎస్‌డీపీఓ) కె. ఉదయ పావని. సూచించారు. ఆపరేషన్ త్రిశూల్‌లో భాగంగా మంగళవారం ఎటపాక మండలంలోని కన్నాయిగూడెం గ్రామాన్ని సందర్శించిన ఆమె.. గ్రామ ప్రజలకు వివిధ సామాజిక, చట్టపరమైన అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు.

మహిళల భద్రతకు అందరూ సహకరించాలి

మహిళలు, బాలికల పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినా, వేధింపులకు పాల్పడినా ఏమాత్రం ఉపేక్షించకుండా వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని ఎస్‌డీపీఓ సూచించారు. మహిళలు తమ భద్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఆపద సమయంలో పోలీసుల సహాయం పొందాలని తెలిపారు. మహిళల రక్షణకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని భరోసా ఇచ్చారు.

గంజాయి అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలు యువత భవిష్యత్తును అంధకారంలోకి నెడతాయని పావని పేర్కొన్నారు. మాదకద్రవ్యాల బారినపడి యువత తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. గ్రామాల్లో ఎవరైనా గంజాయి రవాణా, విక్రయాలు లేదా ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. గంజాయి రహిత సమాజ నిర్మాణానికి ప్రజలంతా బాధ్యతగా సహకరించాలని పిలుపునిచ్చారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎస్‌డీపీఓ కె. ఉదయ పావని స్పష్టం చేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లు, ఇతర వాహనాలు నడిపేవారు సీటు బెల్టు ఉపయోగించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని తెలిపారు. వాహనాలు నడిపే సమయంలో సెల్‌ఫోన్లను ఉపయోగించరాదని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించి విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చని వివరించారు.

ఎన్నికల వేళ సంయమనం పాటించాలి

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరూ పాల్పడరాదని పావని సూచించారు. ఎన్నికల సమయంలో గొడవలు, ఘర్షణలు, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, రాజకీయ విభేదాల కారణంగా శాంతిభద్రతల సమస్యలు సృష్టించరాదని తెలిపారు. ఎన్నికలు స్వేచ్ఛగా, ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా ప్రజలందరూ పోలీసు శాఖకు సహకరించాలని కోరారు.

బాల్యవివాహాల నిర్మూలనకు కృషి చేయాలి

బాల్యవివాహాలు పిల్లల ఆరోగ్యం, విద్య, మానసిక వికాసం, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతాయని ఎస్‌డీపీఓ వివరించారు. బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని, ఎవరూ వాటిని ప్రోత్సహించరాదని స్పష్టం చేశారు. గ్రామాల్లో ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లు సమాచారం అందితే వెంటనే పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. బాలల హక్కులను కాపాడుతూ, బాల్యవివాహాల రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆపరేషన్ త్రిశూల్‌లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళల భద్రత, గంజాయి నివారణ, రహదారి భద్రత, బాల్యవివాహాల నిర్మూలన, ఎన్నికల సమయంలో శాంతిభద్రతల పరిరక్షణ వంటి అంశాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. చట్టాలను గౌరవిస్తూ, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉంటూ బాధ్యతాయుత పౌరులుగా వ్యవహరించాలని ఎస్‌డీపీఓ పావని కోరారు. ఎటపాక ఎస్ఐ జి. అప్పలరాజు ఈ కార్యక్రమానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

దాసరి తోట అంగన్వాడీ కార్యకర్త పై గ్రీవెన్స్ లో ప్రజలు ఫిర్యాదు.

విచారణ. అనంతగిరి మండలం. అక్టోబర్ 13. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. చిలకల గెడ్డ పంచాయతీ దాసరి తోట గ్రామ అంగన్వాడీ కార్యకర్త జన్ని గౌరీ పలు ఆకుతోకలు పాల్పడుతూ అంగనవాడి పిల్లలకు సక్రమంగా పౌష్టికాహారం అందించడం లేదని పేర్కొంటూ స్థానిక గ్రామస్తులు పాడేరు లో జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుకు స్పందించిన అధికారులు తక్షణమే విచారణ జరిపి నివేదిక సమర్పించాలని స్థానిక ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్టు అధికారానికి ఆదేశాలు జారీ చేయగా సదరు అధికారిని మంగళవారం నాడు గ్రామంలో విచారణ చేపట్టారు. విచారణ సమయంలో గ్రామస్తులు తెలిపిన అంశాలను నమోదు చేసుకున్నారని ముఖ్యంగా పాలు. గుడ్లు వంటి పౌష్టికాహారం చంటిపిల్లలకు అందజేయడం లేదని స్థానిక కోడలు కాదని ఆరోపిస్తూ విచారణ అధికారానికి గ్రామస్తులు తెలియపరుస్తూ పత్రికా ప్రకటన జారీ చేశారు.

గుంతకల్లు మున్సిపల్ చైర్మన్ గా అవకాశం కల్పించాలని ముష్టూరు అమూల్య ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కు వినతి

గుంతకల్లు అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి): గుంతకల్లు స్థానిక మున్సిపల్ ఎలక్షన్స్‌లో గుంతకల్లు పట్టణం నుంచి మా కోడలు అయినటువంటి శ్రీరామోజి అమూల్య అలియన్స్ ముష్టూరు అమూల్య (ఎంబీఏ గ్రాడ్యుయేట్), సివిల్స్ ఆస్పిరెంట్ ని గుర్తించి మున్సిపల్ చైర్మన్ పదవికి పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని కోరుతూ సోమవారం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ని ముష్టూరు భాస్కర్, ముష్టూరు అమూల్య అలియాస్ శ్రీరామోజీ అమూల్య , తనయుడు ముష్టూరు అభిషేక్ కలిసి విన్నవించారు.

నేడే స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ల ప్రకటన

సర్పంచ్ అభ్యర్థుల ఆశావాహులలో పెరుగుతున్న ఉత్కంఠ

తాళ్లపూడి, అక్టోబర్ 13, ప్రజాజ్యోతి న్యూస్ మండలంలోని 11 గ్రామ పంచాయతీల సర్పంచ్ అభ్యర్థుల స్థానాల రిజర్వేషన్లు దాదాపు ఖరారైనట్లు గ్రామాల్లో జోరుగా ప్రచారం సాగుతోంది. దీనితో గ్రామాల్లో ఎన్నికల వేడి మొదలైంది. సర్పంచ్ పీఠం ఆశిస్తున్న ఆశావహులు ఎవరికి వారు వ్యూహరచనలో నిమగ్నమయ్యారు. విశ్వసనీయ వర్గాల నుంచి అందిన సమాచారం మేరకు ప్రచారంలో ఉన్న జాబితా ప్రకారం గత 2021 ఎన్నికల అనంతరం అమలు చేస్తున్న రొటేషన్ పద్ధతిలోనే రిజర్వేషన్లు వెల్లడయ్యే అవకాశం ఉంది. మండల పరిధిలోని తాడిపూడి, గజ్జరం, వేగేశ్వరపురం, బల్లిపాడు, పెద్దేవం, మలకపల్లి గ్రామాలు జనరల్ కేటగిరికి, తాళ్లపూడి, ప్రక్కిలంక, పోచవరం, తిరుగుడు మెట్ట గ్రామాలు ఎస్సీ కేటగిరికి, అన్నదేవరపేట గ్రామం బీసీ కేటగిరికి కేటాయించినట్లు ప్రచారం. దీనిలో 50 శాతం స్థానాలను మహిళలకు కేటాయించనున్నట్లు సమాచారం. ఈ లెక్కన మండలంలో ఐదు లేదా ఆరు పంచాయతీలు మహిళలకు రిజర్వ్ అయ్యే అవకాశం ఉంది. అయితే దీనిపై పూర్తి స్పష్టత అధికారిక ప్రకటన వెలువడిన తర్వాతే తెలియనుంది

స్థానిక ఎన్నికల నిమిత్తం వైయస్సార్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డిని కలిసిన ముదునూరి

కాకినాడ జిల్లా అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) తాడేపల్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్రం కార్యాలయంలో స్థానిక ఎన్నికల నిమిత్తం ఈ రోజు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి తో సమీక్ష సమావే శంలో పాల్గొన్న నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు రాష్ట్ర అధికార ప్రతినిధి ముదునూరి మురళి కృష్ణం రాజు

డబ్బుల కోసం దాచేసి .. దొరికిపోతానని !

హైదరాబాద్ : హైదరాబాద్ శివారు కౌకూర్ లో దా రుణం జరిగింది. డబ్బుల కోసం ఒక చిన్నారిని కిడ్నాప్ చేసి, ఆ విషయం బయటపడి దొరికిపోతానని భావించి ఐదేళ్ల చిన్నారిని దుర్మార్గుడు హత్య చేశాడు. పోలీసులు ఈ విషయం లో వేగంగా స్పందించి 24 గంటల్లో చేయించారు. 2019లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి వలస వచ్చిన సైంటిస్ట్ మిల్టన్ ఫెర్నాండెజ్ మోసెస్, డేజీ ఇవాంజెలియా కుటుంబం కౌకూరులోని విల్లా ఆర్కిడ్స్ లో నివసిస్తున్నారు. వీరికి ఐదేళ్ల కుమార్తె ఆరేలియా మోజెస్ ఆలియాస్ మోనుతో పాటు, జేడెన్ అనే కుమారుడు కూడా ఉన్నాడు. బీహార్ రాష్ట్రం నలందా జిల్లాకు చెందిన విక్రమ్ కుమార్ ఈ నెల 6 వరకు అక్కడే సెక్యూరిటీ గార్డుగా పనిచేశాడు. అతని ప్రవర్తన సరిగా లేకపోవడంతో విధుల నుంచి తొలగించారు. దీంతో తరచుగా అక్కడి క్లబ్ హౌస్ కు వచ్చే ఐదేళ్ల ఆరేలియాను కిడ్నాప్ చేసి డబ్బులు డిమాండ్ చేయాలని నిర్ణయించుకున్నాడు. అక్టోబరు 10న సైకిల్ తొక్కుతూ క్లబ్ హౌస్ కు వెళ్లిన ఆరేలియాను చాక్లెట్ ఆశ చూపి అక్కడే అండర్ గ్రౌండ్ లోకి తీసుకెళ్లాడు. కొద్ది సేపటి తర్వాత బాలిక అతని మాట వినకపోవడంతో నైలాన్ తాడు గొంతుకు బిగించి చంపేసాడు. అక్కడే ఉన్న నీళ్లలో రాళ్లు కట్టి శవాన్ని వేశాడు. ఆ తర్వాత చిన్నారి కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి పాపను విడిచిపెట్టాలంటే రూ.20 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. చిన్నారి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు సీసీ కెమెరాలను పరిశీలించగా పాప గేటెడ్ కమ్యూనిటీ బయటకు వెళ్లినట్లు కనిపించలేదు. క్లబ్ హౌస్ లోని సెల్లార్ సంపులో పాప మృతదేహం లభ్యమైంది. కేసును సీరియస్ గా తీసుకున్న మల్కాజిగిరి కమీషనర్ సుమతి 10 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. 130 సీసీ టీవీ ఫుటేజీలను పరిశీలించారు. చిన్నారితో కనిపించిన నిందితుడు ఒంటరిగా బయటకు వెళ్లినట్లు గుర్తించారు. కాల్ రికార్డులు, సెల్ ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా నిందితుడిని అరెస్టు చేశారు. నిందితుడికి మరణశిక్ష విధించాలని చిన్నారి కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారణ జరపాలని కోర్టుకు విజ్ఞప్తి చేస్తామని, కఠిన శిక్ష పడేలా చేస్తామని పోలీసులు హామీ ఇచ్చారు.

ప్యాపిలిలో అన్నపూర్ణ దేవిగా దర్శనమిచ్చిన వాసవి మాత

(ప్రజాజ్యోతి న్యూస్) ప్యాపిలి అక్టోబర్ 13 ప్యాపిలి పట్టణంలోని వాసవి అమ్మవారిశాలలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. నవరాత్రులలో భాగంగా ప్రతిరోజూ అమ్మవారికి విశేష అలంకారాలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మూడవ రోజు వాసవి కన్యకా పరమేశ్వరి మాత అన్నపూర్ణ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అన్నపూర్ణ దేవి అలంకారంలో అమ్మవారిని దర్శించుకునేందుకు ఉదయం నుండే భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. అర్చకులు అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, కుంకుమ పూజలు, లలితా సహస్రనామ పారాయణం చేశారు. అనంతరం భక్తులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వాసవి ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, వాసవి సంఘ పెద్దలు, మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మధుసూదనాచారి జన్మదినం సందర్భంగా వృద్ధాశ్రమంలో సేవా కార్యక్రమాలు

ఎల్బీనగర్,: శాసనమండలి ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి జన్మదినాన్ని పురస్కరించుకుని రెడీ టు సర్వ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వనస్థలిపురంలోని వృద్ధాశ్రమంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శివప్రకాష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వృద్ధులకు అన్నదానం చేయడంతో పాటు బెడ్‌షీట్లు, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శివప్రకాష్ మాట్లాడుతూ.. మధుసూదనాచారి మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, ఆయన చేపట్టే ప్రయత్నాలన్నీ విజయవంతం కావాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని, భగవంతుడు ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం ప్రసాదించాలని ప్రార్థించినట్లు తెలిపారు. జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం ద్వారా సమాజంలో మానవత్వం, సేవాభావం పెంపొందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు నవీన్, రాకేష్, వినయ్ కుమార్, రవి యాదవ్, సాయి యాదవ్, కళ్యాణ్, రాజ్, లక్కీ గౌడ్, శరత్, కౌశిక్, వంశీ, మజీద్, నవీన్ కుమార్, పవన్, నరేష్, ఆసిఫ్, ప్రవీణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

- వృద్ధులకు అన్నదానం, బెడ్‌షీట్లు, నిత్యావసర సరుకులు పంపిణీ
- వనస్థలిపురం వృద్ధాశ్రమంలో సేవ కార్యాక్రమం

ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే సమీక్ష.. స్థానిక ఎన్నికలకు టీడీపీ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి

ఎమ్మిగనూరు, అక్టోబర్ 13(ప్రజా జ్యోతి): ఎమ్మిగనూరులోని ర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి ప్రజల నుంచి వినతులు స్వీకరించి, పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా భూ సమస్యలు, వీధి దీపాలు, ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంర్ఫ్) దరఖాస్తులు తదితర అంశాలపై ప్రజల వినతులను స్వీకరించి, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. అనంతరం వీవర్స్ కాలనీలో స్వామి వివేకానంద కమిటీ సభ్యులు నిర్వహిస్తున్న శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి పూజా ఉత్సవాలకు ఎమ్మెల్యే గారిని ఆహ్వానించారు. అలాగే, నాగలదిన్నె గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త మంగలి ఉరుకుండు కుమార్తె ఎం. ఉషారాణి గారు సజిఫ్ రాష్ట్రస్థాయి గట్కా పోటీల్లో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఆమెను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం పట్టణ, మండల నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సమన్వయంతో సిద్ధం కావాలని, ప్రజలతో నిరంతరం మమేకమవుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ, మండల కమిటీ నాయకులు, క్లస్టర్, యూనిట్ కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉచిత విద్యుత్ కు ఎసరు పెట్టే కుట్ర..

రైతు డిస్కమ్ ఏర్పాటు జీవోపై హరీశ్‌రావు సీరియస్

హైదరాబాద్ : ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ సహా ఇతర రాజకీయ పార్టీలు, ఉద్యోగ సంఘాలు, విద్యుత్ రంగ నిపుణులు, సామాజికవేత్తలు, రైతులు లేవనెత్తుతున్న అభ్యంతరాలను బేఖాతరు చేస్తూ రైతు డిస్కమ్ ఏర్పాటు చేస్తూ జీవో17 జారీ చేయడాన్ని హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. రైతు డిస్కమ్ ఏర్పాటు జీవో జారీ కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, దుర్మార్గ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. ఉచిత విద్యుత్ సరఫరాకు పాతరేసి, రైతు మెడకు ఊరేసేందుకేనా ఈ కుట్ర అని ప్రశ్నించారు. వ్యవసాయానికి, గృహాలకు, పరిశ్రమలకు నిరంతర విద్యుత్ సరఫరా చేయలేకపోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇప్పుడు రైతు డిస్కమ్ పేరుతో మరో డ్రామాకు తెరతీయడం సిగ్గుచేటు అని హరీశ్‌రావు విమర్శించారు. రైతు డిస్కమ్ ఏర్పాటు వల్ల రైతులకు ఒరిగే ప్రయోజనం ఏమిటి? రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ఈ నిర్ణయం ఎలా దోహదపడుతుందో చెప్పకుండా మొండిగా వ్యవహరించడం దుర్మార్గమని మండిపడ్డారు. సర్కార్ నిర్వాకంతో అన్నదాత మరింత ఇబ్బందుల్లో పడుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ట్రాన్స్ఫార్మర్స్ కాలిపోతే దిక్కు లేదు.. రేపు రైతు డిస్కం తో మరింత ఇబ్బందులు తలెత్తే పరిస్థితి ఉందని అన్నారు. రైతు మెడకు రైతు డిస్కం ఉచ్చు..ఉచిత విద్యుత్ పై చేతులెత్తేసేందుకే సర్కార్ కొత్త ఎత్తుగడ అని తెలిపారు. పంటలు ఎండి రైతు కన్నీరు పెడుతుంటే.. డిస్కంల పేరిట రేవంత్ సర్కార్ రాజకీయ చదరంగం ఆడుతున్నదని అన్నారు. జీవో ప్రకారం కొత్త డిస్కమ్ పరిధిలోకి 30,60,861 వ్యవసాయ కనెక్షన్లు, 512 లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంలు, ఎవీఔాది, మిషన్ భగీరథ.. మొత్తంగా 30,62,853 కనెక్షన్లు రైతు డిస్కం కి బదిలీ చేశారని హరీశ్‌రావు తెలిపారు. ఇంత భారీ వ్యవస్థ నిర్వహణ కేవలం 2,000 మంది సిబ్బందితో ఎలా సాధ్యం అవుతుందని ఆయన ప్రశ్నించారు. కేవలం 25శాతం థర్మల్ పవర్ అలకేషన్ తో రైతులకు సాగు, ప్రజలకు తాగు నీళ్లకు అవసరం అయ్యే భారీ విద్యుత్ వ్యవస్థ ఎలా నడుస్తుందని నిలదీశారు. 6,15,651 వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్లు, 2.51 లక్షల సర్క్యూట్ కిలోమీటర్ల వ్యవసాయ ఎల్‌టీ లైన్లు.. వీటి నిర్వహణకు సరిపడా సిబ్బంది లేకపోతే రైతుల కష్టాలకు ఎవరు బాధ్యత వహిస్తారని అడిగారు. రాష్ట్ర విద్యుత్ కేటాయింపుల్లో ఇప్పటికీ 53.28 శాతం థర్మల్ విద్యుత్తే ఉందని.. సౌర విద్యుత్తు వాటా 35.31 శాతం మాత్రమే అని హరీశ్‌రావు తెలిపారు. ఇందులో థర్మల్ 25%, సోలార్ 58%, హైడల్ మొత్తంగా 100% రైతు డిస్కమ్ కు కేటాయించారని అన్నారు. పగటి పూట మాత్రమే సోలార్ విద్యుత్ ఉత్పత్తి అయితే, రాత్రి పూట ఉండదని చెప్పారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తామని చెప్పే ప్రభుత్వం.. పగటిపూట మాత్రమే విద్యుత్ ఇచ్చి, రాత్రివేళ రైతులను చీకట్లోకి నెట్టబోతోందా అని అనుమానం వ్యక్తం చేశారు. 2325 వీఔ హైడల్ (జల విద్యుత్) పవర్ మొత్తం రైతు డిస్కమ్‌కే కేటాయించారని హరీశ్‌రావు తెలిపారు. కానీ ఈ హైడల్ పవర్ సాంకేతికంగా ఏడాదిలో కేవలం 3-4 నెలలు మాత్రమే అందుబాటులో ఉంటుందన్నారు. అంటే మిగతా 8 నెలలు రైతు డిస్కమ్‌కి ఈ విద్యుత్ అందుబాటులో ఉండదు. అప్పుడు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. కొత్త డిస్కమ్‌కు భారీ రుణాలు, బకాయిలను కేటాయిస్తూ.. దాని ఆర్థిక స్థిరత్వంపై ప్రభుత్వం ఏం భరోసా ఇస్తోంది? ఈ అప్పుల భారం చివరకు రైతులపై పడేయాలని చూస్తున్నారా? రైతు డిస్కమ్ పేరుతో వ్యవసాయ విద్యుత్ బాధ్యతలను వేరుచేసి, రేపు నష్టాల సాకుతో రైతులపై ఆంక్షలు విధించే ప్రమాదం లేదా అని నిలదీశారు. రైతులకు ఉచిత విద్యుత్ కొనసాగుతుందని, 24 గంటల సరఫరాలో ఎలాంటి కోతలు ఉండవని ప్రభుత్వం లిఖితపూర్వక హామీ ఇవ్వగలదా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. రైతుల అనుమానాలను నివృత్తి చేయకుండా ఏకపక్షంగా ముందుకు వెళ్లడం కుదరదని అన్నారు. కొత్త సంస్థ ఏర్పాటుతో అదనపు పరిపాలనా ఖర్చులు ఎంత? ఆ ఖర్చులను ఎవరు భరిస్తారు? ఆస్తులు, అప్పులు, ఉద్యోగుల బదిలీపై పూర్తి వివరాలను ప్రభుత్వం బహిర్గతం ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. రైతుల పేరుతో డిస్కమ్ ఏర్పాటు చేయడం గొప్ప కాదు.. రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడం ముఖ్యం. సంస్థల పేర్లు మార్చడం, కొత్త సంస్థలు ఏర్పాటు చేయడం కాదు.. రైతుల విద్యుత్ సమస్యలకు పరిష్కారం చూపాలని సూచించారు..రైతుల ప్రయోజనాలే లక్ష్యమైతే వారి అభ్యంతరాలను పక్కనపెట్టి ఎందుకు ముందుకెళ్తున్నారు? ఉద్యోగ సంఘాలు, విద్యుత్ రంగ నిపుణులు లేవనెత్తిన సందేహాలకు సమాధానం చెప్పకుండా చాటు మాటుగా జీవో జారీ చేయడం వెనుక ఉద్దేశం ఏమిటి అని హరీశ్‌రావు ప్రశ్నించారు. రైతులకు భరోసా ఇవ్వాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం.. రైతుల్లో అనుమానాలు, ఆందోళనలు ఎందుకు పెంచుతోందని అన్నారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరాపై స్పష్టమైన హామీ ఇవ్వాలన్నారు. రైతు డిస్కమ్ వల్ల కలిగే ప్రయోజనాలు, ఆర్థిక భారం, సిబ్బంది నిర్వహణపై పూర్తి వివరాలు వెల్లడించాలని సూచించారు. రైతుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా ఏకపక్షంగా ముందుకు వెళ్లకూడదని చెప్పారు. రైతు డిస్కమ్ ఏర్పాటు వెనుక రైతుల ప్రయోజనాలే లక్ష్యమైతే మా ప్రశ్నలకు సమాధానం చెప్పాలి.. లేదంటే తక్షణం జీవో ఉపసంహరించుకోవాలి అని యావత్ రైతాంగం పక్షాన డిమాండ్ చేశారు.

ప్యాపిలి అమ్మవారిశాలలో అన్నపూర్ణ దేవి అలంకారంలో దుర్గామాత దర్శనం

(ప్రజాజ్యోతి న్యూస్) అక్టోబర్13 ప్యాపిలి పట్టణంలోని అమ్మవారిశాలలో దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు అన్నపూర్ణ దేవి అలంకారంలో కొలువుదీరిన దుర్గామాతను ఆలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు రాష్ట్ర మాజీ ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్యాపిలి మండల వైశ్యాస్ పెద్దలు మహిళలు వైసిపి నాయకులు కార్యకర్తలు అమ్మవారి శాల లో పాల్గొన్నారు

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,